


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 276, పేజీలు - 09

గురువారం, జనవరి 18, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## అయోధ్య ప్రాణప్రతిష్ఠను నిషేధించాలని పిటిషన్

**- అలహాబాద్ హైకోర్టులో వ్యాజ్యం**




**అలహాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈ నెల 22 వ తేదీన అయోధ్యలో నిర్వహించ తలపెట్టిన రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిలిపివేయాలని అలహాబాద్ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన భోలా దాస్ అనే వ్యక్తి ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. శంకరాచార్యులు లేవనెత్తిన అభ్యంతరాలను తన పిల్‌లో పేర్కొన్న భోలా దాస్ అయోధ్య ప్రాణప్రతిష్ఠను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఈ విషయం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరాన్ని జనవరి 22 వ తేదీన ప్రారంభించనున్నారని అయితే హిందూ ఆచారాలు, సనాతన సంప్రదాయం ప్రకారం పుష్య మాసంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని పిటిషనర్ తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. పుష్య మాసంలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు చేపట్టకూడదని తెలిపారు. దీంతోపాటు ప్రస్తుతం అయోధ్య రామ మందిర నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని ఆలయం ఇప్పటికీ అసంపూర్తిగా ఉందని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న ఆలయంలో ఏ దేవుడినీ ప్రతిష్ఠించకూడదని భోలా దాస్ తన పిటిషన్‌లో తెలిపారు. ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సనాతన సంప్రదాయానికి విరుద్ధంగా జరుగుతోందని చెప్పారు. అంతే కాకుండా

6లో

## తెలంగాణ రాజకీయాల్లో

# మైండ్ గేమ్ పాలిటిక్స్

### లోక్‌సభ ఎన్నికల కోసమా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. బీఆర్ ఎస్ ను ఓడించి, రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకుంది. కానీ ఆ పార్టీకి మొదటి రోజు నుంచి ప్రభుత్వం కూలిపోతుందనే హెచ్చరికలు వినిపిస్తూనే ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలకు గాలం వేయాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తే, తాను కూడా తగ్గే ప్రసక్తి ఉండదని మీడియా ముఖంగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఏం జరిగినా లోక్ సభ ఎన్నికలు కీలకం. అందకే మైండ్ గేమ్ పాలిటిక్స్ ప్రారంభించారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**లోక్‌సభ ఎన్నికల టార్గెట్‌గా మైండ్ గేమ్**

తెలంగాణాలో మూడు ప్రధాన పార్టీలకూ లోక్ సభ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన బిఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకుని, పోయిన ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. అందులోభాగంగా కేసీఆర్ కూడా పార్లమెంటుకు పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనతోపాటే కేటీఆర్, హరీశ్ రావు కూడా లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగుతారని తెలుస్తోంది. అగ్రనాయకులు పోటీ చేయడంవల్ల పార్టీ కేడర్ లో నూతనోత్సాహం వస్తుందనీ, పార్టీకి చెందిన మిగిలిన అభ్యర్థులు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారన్నది కేసీఆర్ వ్యూహం. రానున్న లోక్ సభ ఎన్నికల్లో సత్తా చూపించకపోతే, క్యాడర్ నిరుత్సాహ పడటంతోపాటు కొందరు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి దూకే ప్రమాదం లేకపోలేదని సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారం అండతో కాంగ్రెస్ దూకడు**

కప్పల తక్కెడలాంటి పార్టీని రేవంత్ తనదైన శైలిలో ఏకతాటిపై రేవంత్ నడిపిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్లినప్పుడల్లా ఉప ముఖ్యమంత్రి భట్టిని వెంటబెట్టుకుని మరీ వెళు న్నారు. సహచర మంత్రులకు, ఎమ్మెల్యేలకూ తగిన ప్రాధాన్యమిస్తూ, పార్టీలో అసమ్మతులకూ, అసంతృప్తులకూ చోటివ్వకుండా చూసుకుంటున్నారు. త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయబోతున్నారు. పార్టీ ఇచ్చిన హామీలను పట్టాలెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కు ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించలేకపోతే, పార్టీలో అసమ్మతులు, అలజడులు తప్పకపోవచ్చు.

6లో

## తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటాసెంటర్

**- దావోస్‌లో వెబ్ వెర్ప్స్ అగ్రిమెంట్**



**హైదరాబాద్ / దావోస్ (ప్రశ్న న్యూస్)** దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణలో తమ పెట్టుబడులకు కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు రాష్ట్రానికి పెట్టుబడుల కోసం దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. తాజాగా తెలంగాణలో రూ.5200 కోట్ల పెట్టుబడులకు వెబ్ వెర్ప్స్ సంస్థ ముందుకొచ్చింది. రాష్ట్రంలో డేటా సెంటర్లను నెలకొల్పేందుకు నిర్ణయం తీసుకుంది.

6లో

## బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలంటే.?

**- కారణం చెప్పిన కేటీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణా రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టి పాలనా పగ్గాలను రేవంత్ రెడ్డి చేతికి అందించింది. సీఎం రేవంత్ రెడ్డి కూడా పాలనలో తన దూకుడును కొనసాగిస్తున్నారు. ఇక తెలంగాణలో ఓటమి పాలైనప్పటికీ తెలంగాణ గళం, తెలంగాణ దళం మేమే అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

6లో

## ఇంజనీరింగ్ కాలేజీల్లో సగానికి తగ్గిన 'క్యాంపస్' రిక్రూట్‌మెంట్లు

**- అంతటా ఇదే పరిస్థితి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం ప్రాంగణ నియామకాలు దారుణంగా పడిపోయాయి. రాష్ట్రంలోని టాప్ ఇంజినీరింగ్ కళాశాలల్లో గతేడాదితో పోలిస్తే ఈసారి 50 శాతానికిపైగా నియామకాలు తగ్గిపోయాయి. ఇక ద్వితీయ శ్రేణి కళాశాలల్లో అయితే నాలుగో వంతు విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదు. చిన్న కళాశాలల్లో అయితే ప్రాంగణ నియామకాల ఊసే లేకుండా పోయింది. ఒక్క మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని ప్రాంగణ నియామకాల అధికారులు చెబుతున్నారు. అమెరికాతోపాటు యూరప్‌లో నెలకొన్న ఆర్థిక మందగమనమే అందుకు ముఖ్య కారణమని, అక్కడి నుంచి ఐటీ ప్రాజెక్టులు రావడం తగ్గిందని, ఆ ప్రభావం మన దేశంపై తీవ్రంగా పడిందని వారు పేర్కొంటున్నారు.

**ఈసారి 50 శాతంలోపే**

- తెలంగాణ రాష్ట్రంలో ఏటా 50 వేల నుంచి 60 వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణులై బయటకు వస్తుంటారు. వీరిలో 35 వేల మంది వరకు ఐటీ సంస్థల్లో ఉద్యోగాలు పొందుతున్నారు. ఏఐసీటీఈ గణాంకాలు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.
- రాష్ట్రంలో ప్రాంగణ నియామకాలకు సంబంధించి 15–20 కళాశాలల నుంచే దాదాపు 10 వేల మంది ఎంపికవుతూ వస్తున్నారు.

6లో

## రెండు కుటుంబాల గుప్పిట్లో

# నాలుగు పార్టీలు

**- ఏపీలో రాజకీయం తీరే వేరు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ఎలక్షన్స్ మొత్తం రెండు కుటుంబాల చుట్టూనే నడుస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే రెండు జాతీయ పార్టీలు..రెండు ప్రాంతీయ పార్టీల పగ్గాలు కేవలం రెండు కుటుంబాల చేతిలోనే ఉండడం బహుశా ఏపీలో ఎన్నడూ చూడని రాజకీయ దృశ్యం.

**వైసీపీ - అన్న చేతిలోనే అధికారపార్టీ**

ఏపీ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన వైఎస్సార్ వారసుడిని నేనే అంటూ కాంగ్రెస్ హై కమాండ్ ను ధిక్కరించి మరీ సొంత పార్టీతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఏపీ సీఎం జగన్. 151 అసెంబ్లీ సీట్లతో తిరుగులేని మెజార్టీ తో 2019 ఎన్నికల్లో గెలిచి సీఎం అయిపోయారు. ఇప్పుడు వై నాట్ 175 అంటూ మరోసారి ఏపీ లో పవర్ లోకి రావడానికి సర్వ శక్తులూ ఒడ్డుతున్నారు వైయస్ జగన్ మోహన్ రెడ్డి. బలమైన ప్రాంతీయ పార్టీకి ఆయన అధ్యక్షుడు .

**కాంగ్రెస్ - అన్న కి ఎదురొచ్చిన చెల్లి**

వైఎస్ షర్మిల.ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో ట్రెండింగ్ పేరు. ఈ నెల 4వ తేదీన కాంగ్రెస్ లో చేరితే 10

6లో

## రేవంత్ రెడ్డికి ఎంపీ బండి సంజయ్ బహిరంగ లేఖ

- సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని విజ్ఞప్తి
- ఏడేళ్లుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడిందని గుర్తు చేసిన సంజయ్
- వారికి రూ.220 కోట్ల బకాయిలు చెల్లించి ఆదుకోవాలని సూచన

6లో



## విశాఖలో మిలాన్ 2024పై రివ్యూ

**- కళ్లు చెదిరే విన్యాసాలకు రెడీ**



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్ లుగా జరగనున్న మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున సూచించారు. స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నేవీ, ఎయిర్ పోర్టు, పోర్ట్ అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. అన్ని విభాగాల అధికారులు

6లో

## కాంగ్రెస్‌కు షాకిచ్చిన తెలంగాణ గవర్నర్

**- ఆ రెండు ఎమ్మెల్సీల భర్తీ లేనట్లే**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ షాకిచ్చారు. ఆ ఎమ్మెల్సీల భర్తీపై ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించేది లేదని తెలిపింది. వాటిపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని ఆ కేసు పరిష్కారం అయిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. రాజ్ భవన్ ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయాలని

6లో

# జనవరి 25న వైసీపీ ఎన్నికల శంఖారావం

## - 100 సభల్లో పాల్గొననున్న జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** నోటిఫికేషన్ రాక ముందు నుంచే ప్రజల్లో వైసీపీ వాదం బలంగా వ్యాప్తి చేయాలని జగన్ ప్లాన్ చేస్తున్నారు. అందులో బాగంగా 25న భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఇప్పటికే అభ్యర్థుల జాబితాను దాదాపు ఖరారు చేస్తూ ఇన్‌ఛార్జులను నియమిస్తున్నారు. ఆఖరి నిమిషంలో ఒకట్రెండు తప్ప పెద్దగా మార్పులు ఉండబోవని వైసీపీ లీడర్లు చెబుతున్నారు. ఎన్నికల నాటికి ఎలాంటి అసంతృప్తి లేకుండా సాఫీగా ఎన్నికలకు వెళ్లేందుకు ముందే అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు.

### నాల్గో జాబితాపై కసరత్తు

వైఎస్ఆర్‌సీపీలో 59 మంది ఇన్‌ఛార్జులను నియమిస్తూ మూడు జాబితాలను విడుదల చేశారు. ఇప్పుడు నాల్గో జాబితాపై కసరత్తు చేస్తోంది. జగన్ జిల్లా పర్యటనకు వెళ్లే నాటికి దాదాపు అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల నియామకాలు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి వారంతా ప్రజల్లో ఉండాలని వైసీపీ నినాదమే జనంలో ఉండేలా చూస్తున్నారు.

### ప్రత్యర్థుల పొత్తులు కలిసి వస్తాయని నమ్మకం

పొత్తులతో ప్రతిపక్షాలు ఇంకా చర్చల దశలో ఉన్నారు. ఇంకా అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు చేయలేదు. పొత్తుల్లో భాగంగా సీట్లు ఖరారు చేసుకొని అభ్యర్థులను ప్రకటించే నాటికి అసంతృప్త రాగాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని వైసీపీ అనుకుంటోంది. ఆ వివాదాలను చల్లార్చే పనిలో ప్రతిపక్షాలు బిజీ అవుతాయని అది తమకు బాగా కలిసి వస్తుందని అంటున్నారు. దాన్ని ప్రజలకు చూపించి న్యూట్రల్ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది.

### ఎన్నికల వరకు ప్రజల్లోనే

ఓవైపు షర్మిల కూడా దూసుకొస్తున్నారు. మరోవైపు టీడీపీ, జనసేన కూటమి ఇలా అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరగ ముందేఅభ్యర్థులు ఖరారు చేయడంతోపాటు, ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ ప్లాన్. ప్రతి ఇంటికి సంక్షేమం అందించామని దాన్నే జోరుగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు. ఇంటింటికీ నేతలు వెళ్లి గతానికి ఇప్పటికి తేడాను వివరించాలని చెబుతున్నారు. వైనాట్ 175 నినాదాన్ని బలంగా వినించాలని చూస్తున్నారు. పార్టీ నేతలంతా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగే టైంలోనే అధ్యక్షుడు జగన్ కూడా జిల్లాలు చుట్టేయాలని ప్లాన్ చేస్తున్నారు.

### జనవరి 25న శంఖారావం

ఇందు కోసం జనవరి 25న భీమిలిలో ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. అధికారిక కార్యక్రమాలు తగ్గించుకొని పూర్తిగా పార్టీపైనే ఫోకస్ పెట్టబోతున్నారు. ఓవైపు బహిరంగ సభల్లో పాల్గొంటూనే పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాల నేతలతో ముచ్చటించనున్నారు. సర్పంచ్‌లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు.

### వంద సభల్లో పాల్గొనేలా ప్లాన్

నోటిఫికేషన్ వెలువడే నాటికి రోజుకు రెండు సభల్లో పాల్గొనేలా వ్యూహాన్ని రచిస్తున్నారు జగన్. ప్రతిపక్షాలు తీసుకొచ్చే మేనిఫెస్టుకు దీటుగా తాము అమలు పరిచిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. అదే టైంలో మరో ఆకర్షణీయమైన ఎన్నికల హామీ పత్రం కూడా సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల నాటికి వంద సభల్లో పాల్గొని తమ విధానాలు, అమలు చేసిన పథకాలు, అమలు చేయబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రత్యర్థులపై పైచెయి



సాధించేలా వ్యూహాన్ని రచిస్తున్నారు.

## అధిష్టానం నిర్ణయాలకు కట్టుబడి వైయస్ షర్మిల నియామకాన్ని స్వాగతిస్తున్నాం.

### - జిల్లా పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి



**నెల్లూరు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి పార్టీ పూర్వవైభవానికి అండగా నిలిచేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించబడిన వై.ఎస్.షర్మిల నియామకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్గా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవురు.దేవకుమార్ రెడ్డి పేర్కొన్నారు.సామాన్యుడిని ఉన్నత స్థాయిలో గౌరవించడం అలాగే దూరదృష్టితో రాష్ట్ర మరియు దేశ ప్రజల భవిష్యును దృష్టిలో వుంచుకొని ప్రతీ ఒక్కరు హర్షించదగ్గ నిర్ణయాలను తీసుకొని చారిత్రాత్మక ఆసక్తికర రాజకీయాలను చేయడంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి సరిపోటి కలిగిన రాజకీయ పార్టీలు దేశంలో రాష్ట్రంలో ఖచ్చితంగా లేవని స్పష్టం చేశారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యలను చేపట్టిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో బలోపేతం చేసేందుకు ఎనలేని సేవలను అందించినందుకు అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సి.డబ్లూ.సి స్థాయిలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన వై.ఎస్.షర్మిల కూడా ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజల్ని చిన్నాభిన్నం చేస్తున్న తీరును రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యే రీతిలో బహిర్గంచేసి మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి బిడ్డగా ప్రతీ ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీకి విశిష్ఠ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# రియల్ ఎస్టేట్‌కి హాట్‌స్పాట్‌గా అయోధ్య

## - రాముడి సన్నిధిలో స్థలాలకు డిమాండ్





**హైదరాబాద్ / అయోధ్య (ప్రశ్న న్యూస్)** దాదాపు నెల రోజులుగా అంతా అయోధ్య నామస్మరణే. ఎక్కడ విన్నా ఈ నగరం పేరే వినిపిస్తోంది. రాముడి ప్రాణప్రతిష్ఠ ఉత్సవం కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు భక్తులు. ఆ అపూర్వ ఘట్టం చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లతో నగర రూపు రేఖలు మారిపోయాయి. ఎక్కడ చూసినా ఆ రాముడే కనిపిస్తున్నాడు. రామాయణ ఘట్టాలను కళ్లకు కట్టేలా అన్ని చోట్లా పెయింటింగ్స్‌తో అలంకరించారు. రాముని జన్మభూమిగా అయోధ్యకు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ ఆ ప్రత్యేకత రాముడి ప్రాణప్రతిష్ఠతో మరింత పెరిగింది. ఆధ్యాత్మిక పర్యాటక రంగానికి ఈ నగరం చిరునామాగా మారిపోనుంది. "ఒకప్పటి అయోధ్య కాదిది" అని చాలా గర్వంగా చెప్పుకుంటోంది ప్రభుత్వం. అందుకు తగ్గట్టుగానే అక్కడ అన్ని మౌలిక వసతులూ సిద్ధమవుతున్నాయి. పలు కీలక ప్రాజెక్ట్‌లను ఇప్పటికే మొదలు పెట్టింది యోగి సర్కార్. అయోధ్య ధామ్ జంక్షన్, ఎయిర్‌పోర్ట్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఈ మధ్యే ప్రధాని నరేంద్ర మోదీ రూ.15,700 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. ఇందులో రూ.11 వేల కోట్లు కేవలం అయోధ్య రూపు రేఖలు మార్చేందుకే ఖర్చు పెట్టనుంది ప్రభుత్వం. అంటే ఈ నగరంపై ఎంత దృష్టి పెట్టిందో అర్థం చేసుకోవచ్చు. ఎక్కడైనా సరే ఓ సిటీ డెవలప్ అవుతోందంటే ఆ ప్రభావం వెంటనే కనిపించేది అక్కడి భూముల ధరలపైనే. అయోధ్యలోనూ అదే జరుగుతోంది. ఇన్నాళ్లూ అంతంత మాత్రంగా ఉన్న ధరలు రామ మందిర నిర్మాణంతో ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇప్పుడక్కడ రియల్ ఎస్టేట్ రంగం జోరు మామూలుగా లేదు. ఈ మధ్యే బాలీవుడ్ సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్ రూ.14.5 కోట్లు పెట్టి ప్లాట్ తీసుకున్నారు. పది వేల చదరపు అడుగుల స్థలాన్ని ఆయన కొనుగోలు చేశారు. ఇది ఒక్కటి చాలు. అయోధ్యలో భూముల ధరలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పడానికి.

### ఒకప్పుడు కొనే వాళ్లే లేరట..

నిజానికి రియల్ ఎస్టేట్ రంగం విషయంలో ఒకప్పుడు అయోధ్యని " స్లీపి టౌన్"గా పిలిచేవాళ్లు. కానీ ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. దేశంలోనే కాదు. విదేశాల నుంచి కొంత మంది కాల్ చేసి "అయోధ్యలో మాకో ల్యాండ్ కావాలి" అని ఎంక్వైరీ చేస్తున్నారు. ఐదేళ్ల క్రితం ఉన్న ధరలకి ఇప్పుడున్న ధరలకు అసలు పొంతనే లేదు. దాదాపు పది రెట్ల మేర ధరలు పెరిగిపోయాయి. ఓ రిపోర్ట్ ఆధారంగా చూస్తే...2019లో అయోధ్యలో ఓ స్క్వేర్ ఫీట్ ధర రూ.2 వేలు. ఇప్పుడు కనీసం రూ.8 వేల వరకూ ఉంటోంది. ఒకప్పుడు అసలు ఎంక్వైరీలే లేక బోసిపోయిన రియల్ ఎస్టేట్ సంస్థలకి ఇప్పుడు క్షణం తీరిక లేనంతగా కాల్స్ వస్తున్నాయి. ఇక్కడ ప్రాంతాన్ని డిమాండ్ పెరుగుతోంది. రామ మందిరానికి దగ్గర్లో ఉన్న ప్రాంతాల్లో చదరపు అడుగు ధర రూ.18 వేలకు పైగానే పలుకుతోంది. ఇది అంచనా ధరలు మాత్రమే. ఇంకా పెరిగే అవకాశాలూ ఉన్నాయి. ఇందుకు కారణం నగరంలో పలు కంపెనీలు టౌన్‌షిప్స్ నిర్మించేందుకు సిద్ధమవుతుండడమే. ఈ డిమాండ్‌ని క్యాష్ చేసుకునేందుకు పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నాయి. అయోధ్య రైల్వే జంక్షన్ చుట్టూ రియల్ ఎస్టేట్‌పుంజుకుంటోంది. అటు ఎయిర్ పోర్ట్‌కి దగ్గర్లోనూ డిమాండ్ బాగానే కనిపిస్తోందని డెవలపర్స్ చెబుతున్నారు. ఆతిథ్య రంగమూ జోరందుకుంటోంది. బడా కంపెనీలు ఇక్కడ తమ బ్రాంచ్‌లు సిద్ధం చేస్తున్నాయి. దాదాపు 50 బడా సంస్థలకు సంబంధించిన ప్రాజెక్ట్‌లు త్వరలోనే పూర్తవనున్నట్టు తెలుస్తోంది. చిన్న చిన్న హోటళ్లతో పాటు రిసార్ట్‌లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌లలో భారీ ఎత్తున పెట్టుబడులు పెడుతున్నాయి సంస్థలు. చెప్పాలంటే...ఇప్పుడు అయోధ్య హోటల్ ఇండస్ట్రీకి హాట్‌స్పాట్‌గా మారిపోయింది.

### భారీ పెట్టుబడులు..

ఈ మధ్యే జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో కేవలం అయోధ్యలోనే రూ.18 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు జరిగాయి. ప్రస్తుతానికి కేవలం పర్యాటక రంగానికి సంబంధించిన 126 ప్రాజెక్ట్‌లు సిద్ధమవుతున్నాయి. తాజ్, మారియట్, ఒబెరాయ్, ట్రిడెంట్, రాడిసన్ లాంటి బడా కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయి. ఎన్ని కోట్లు ఖర్చైనా సరే అయోధ్యలో తమ మార్కెట్‌ని విస్తరించాలని పట్టుదలతో ఉన్నాయి. త్వరలోనే అయోధ్యకి భక్తుల తాకిడి పెరుగుతుందని, విదేశీయులూ ఇక్కడి వచ్చేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చాలా గట్టిగా నమ్ముతున్నాయి. అందుకే అంత ధైర్యంగా ముందుకొచ్చి ఆ స్థాయిలో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. పైగా యోగి సర్కార్‌పై ఉన్న పాజిటివిటీ కూడా ఇందుకు కారణం. లఖ్‌నవూ-గోరఖ్‌పూర్ హైవే, రింగ్‌రోడ్‌కి సమీపంలో హోటళ్లతో పాటు స్థలాలకూ డిమాండ్ ఎక్కువగా ఉంది. అటు అయోధ్య డెవలప్మెంట్ అథారిటీ కూడా నగర అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రణాళికలు రచిస్తోంది. ప్రత్యేకంగా హౌసింగ్ స్కీంని ప్రవేశపెట్టాలని చూస్తోంది. దాదాపు 80 ఎకరాల్లో ఈ స్కీమ్‌ని అమలు చేయాలని చూస్తున్నట్టు సమాచారం. ఇదేదో ఇప్పటికిప్పుడు వచ్చిన డిమాండ్ కాదు. 2020లో ఎప్పుడైతే ప్రధాని నరేంద్ర మోదీ రామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారో అప్పటి నుంచే ఇక్కడి రియల్ ఎస్టేట్ రంగంలో మార్పు మొదలైంది. గతేడాది ఏప్రిల్ నుంచే ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లూ పెరిగాయి.

### ఎన్నో మార్పులు..

స్థానికులే కాదు. ఎన్ఆర్ఐ లు కూడా భారీగానే ఇక్కడి ల్యాండ్స్‌పై పెట్టుబడులు పెడుతున్నారు. రామ మందిరానికి పది కిలోమీటర్ల పరిధిలోని అన్ని భూములుకూ గిరాకీ విపరీతంగా ఉంది. రిటైర్‌మెంట్ తీసుకున్న వాళ్లు అయోధ్యలో ఇల్లు కట్టుకోవాలనే సెంటిమెంట్ బాగా వర్కౌట్ అవుతోంది. మరికొంత మంది రామ భక్తులు అయోధ్యలో కచ్చితంగా ఓ ప్లాట్ తీసుకోవాలన్న ఆసక్తితో ఉన్నారు. రాముడి నగరంలో తమకు ఓ సొంత స్థలం ఉండాలని ఆశపడుతున్నారు. లక్షలాది మంది పర్యాటకులు ఇక్కడికి వస్తారు. వాళ్లను ఆకట్టుకునేలా నగరాన్ని తీర్చి దిద్దాలని ప్రభుత్వం మౌలిక వసతులపై దృష్టి సారించింది. మరో ఐదారేళ్లలో అయోధ్యలో జనాభా పెరిగే అవకాశాలున్నాయి. ఆ జనాభాకి తగ్గట్టుగా వసతులు ఉండాలని ఇప్పటి నుంచే యోగి సర్కార్ జాగ్రత్త పడుతోంది. మరో ఏడాది కాలంలో నగరంలో ఎన్నో మార్పులు రానున్నాయి. ఇప్పుడే ధరలు ఇలా ఉంటే సిటీ అంతా డెవలప్ అయ్యాక రియల్ ఎస్టేట్ మార్కెట్ ఏ స్థాయిలో ఊపందుకుంటుందో చూడాలి.

## ఈ నెల 24 వ తేదీ నుండి నియోజక వర్గస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలను నిర్వహించాలి

**కర్నూలు** ఈ నెల 24 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు నియోజక వర్గస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం ఆడుదాం ఆంధ్రా,ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ ప్రక్రియపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు,ఎంపీడీవోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీలు ఏ కారణంతో అయినా రీ షెడ్యూల్ అయి ఉంటే ఆ తేదీల్లో వాటిని పూర్తి చేసి, ఈ నెల 20 వ తేదీలోపు మండల, మున్సిపాలిటీ స్థాయిలో ముగింపు వేడుకలను నిర్వహించాలన్నారు.. ముగింపు వేడుకల్లో గెలిచిన టీములకు ప్రొఫెషనల్ కిట్స్ అందజేయాలని కలెక్టర్ సూచించారు. గేమ్స్ కు సంబంధించిన స్కోరింగ్ కూడా ఆన్లైన్లో నిర్దిష్టంగా జరగాలని సూచించారు. స్కోర్ బోర్డ్ కు సంబంధించి సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలకు సూచించారు..ఈ ప్రక్రియ లన్నీ ఆన్లైన్ లో అప్డేట్ కావాలని కలెక్టర్ ఆదేశించారు..అలాగే నియోజకవర్గస్థాయిలో ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకు సంబంధించి క్రీడా మైదానాలను గుర్తించడంతో పాటు జట్ల ఎంపిక, క్రీడల నిర్వహణ తదితర ఏర్పాట్లను చేయాలని నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల ను ఆదేశించారు..ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ కి సంబంధించి గురువారం లోపు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్ లను ఆదేశించారు.. ఈనెల 25 వ తేదీ నాటికి జెసి లాగిన్ లో కూడా ఈ ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన వారిని 22 ఏ నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. డివిజన్ వారీగా పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.

# కిడ్నీ సమస్యతో తల్లి మృతి.. తల్లడిల్లుతున్న కుమార్తెలు

**- అరిపెల్లి సరిత గంగపుత్ర కుటుంబానికి ఆపన్న'హస్తం' కావాలి**

**- ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్న గ్రామస్థులు**

**- గత నాలుగేళ్లుగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందిన బాధితురాలు**

**- ఇప్పటికే అప్పులు చేసి రూ.8 లక్షలు ఖర్చు చేసిన బాధిత కుటుంబం**

**బెస్తపల్లి (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం పరిధిలోని బెస్తపల్లి గ్రామానికి చెందిన గృహిణి అరిపెల్లి సరిత గంగపుత్ర కిడ్నీ ఫెయిల్యూర్ కారణంగా ప్రాణం విడిచారు. రెండు రోజుల క్రితం గ్రామంలో దిశదినకర్మను పూర్తి చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### భారమైన గుండెతో అరిపెల్లి శ్రీనివాస్..

అరిపెల్లి శ్రీనివాస్ టీవీ మెకానిక్'గా పనిచేస్తున్నారు. ఆయన భార్య అరిపెల్లి సరిత గృహిణిగా ఉండేవారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చాలీ చాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న శ్రీనివాస్'కు తన జీవిత భాగస్వామి అరిపెల్లి సరిత వైద్య చికిత్సల కోసం ఇప్పటికే ఎడా పెడా అప్పులు చేసి దాదాపుగా రూ.8 లక్షల వరకు ఆస్పత్రులకే ఖర్చు చేశారు. తమ శక్తికి మించి అప్పులు చేసినా చివరకు భార్య ప్రాణం దక్కలేదని బాధిత భర్త శ్రీనివాస్ తీవ్ర శోకంలో మునగడం పట్ల పల్లెవాసులు కంటతడి పెడుతున్నారు.

### నాలుగేళ్లుగా ఆస్పత్రుల బాటే..

ఈ సందర్భంగానే గత నాలుగేళ్లలో అనేక ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగారు. ఎన్నో సార్లు డయాల్సిస్ సైతం చేయించారు. అయినా కిడ్నీ వ్యాధి తగ్గలేదు. క్రమంగా కిడ్నీ పనితీరు మందగించడం మొదలైంది. ఒకదశలో కిడ్నీ మార్పిడి కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో జీవన్ దాన్ ట్రస్ట్ పరిధిలో నమోదు చేసుకున్నారు.

### ప్రభుత్వ పథకాలతో ఆదుకోవాలి..

ఈ నేపథ్యంలోనే కిడ్నీ దాతల కోసం ఎదురుచూపుల్లోనే బాధితురాలు తుది శ్వాస విడిచారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నవయసులోనే అరిపెల్లి సరిత భౌతికంగా దూరమవడం పట్ల పల్లెవాసులు కంటతడి పెట్టుకుంటున్నారు. స్కూలుకు వెళ్లి చదువుకునే ఇద్దరు ఆడపిల్లలను చూసి కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, ఆడపిల్లల చదువుకు సంబంధించి ప్రభుత్వమే ఆదుకోవాలని జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహా ఇతర ప్రజాప్రతినిధులను అటు అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.



## మోదీ చేస్తున్నది రాజకీయం కాదు

# అది ధర్మనీతి

**– శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్**



**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య లో కొత్తగా నిర్మించిన రామ మందిరం ప్రారంభోత్సవంపై రాజకీయ వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మత పరమైన అంశాన్ని రాజకీయం చేస్తున్నారంటూ బీజేపీ, ప్రధాని మోదీపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రతిపక్ష నేతల విమర్శలపై శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ స్పందించారు. మోదీ చేస్తున్నది రాజకీయం (రాజనీతి) కాదని, అది ధర్మనీతి (ధర్మ మార్గం) అని అన్నారు. 'రాజనీతి కాదు.. ధర్మనీతి. కొందరు ప్రధాని మోదీ గురించి చులకనగా మాట్లాడుతున్నారు. దానికి బీజేపీ సమాధానం చెబుతుంది. అయినా నేను ధర్మనీతికి చెందిన వాడిని. నేను చేయాల్సిందల్లా రామభక్తులకు సేవ చేయడమే. నేను ఓ పూజారిని. నాకు రాజకీయాలతో సంబంధం లేదు' అంటూ వ్యాఖ్యానించారు.ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరం) ప్రారంభోత్సవం ఈనెల 22న జరగనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం పేరుతో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్రం రాజకీయం చేస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. రామాలయ ప్రారంభోత్సవ వేడుకలను ఆరెస్సెస్, బీజేపీ పూర్తిగా మోదీ కార్యక్రమంగా మార్చాయని విమర్శిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రామాలయ ప్రారంభ వేడుకలను పొలిటికల్ ప్రాజెక్ట్‌గా కాషాయ పార్టీ మార్చిందని ఆరోపిస్తున్నారు. పూర్తి కాని ఆలయాన్ని ఎన్నికల ముందు ప్రారంభించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తాము దూరంగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల నేతలు తేల్చి చెప్పేశారు. ఈ మేరకు ప్రాణ ప్రతిష్ఠ ఆహ్వానాన్ని కూడా తిరస్కరించారు.

## ఏప్రిల్ నెల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల



**తిరుమల** శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా టీటీడీ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ నెల తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది.ఇందులో భాగంగా ఏప్రిల్ నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జనవరి 18వ తేదీ ఉదయం 10 గంటల నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు రుసుము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను జనవరి 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.వర్చువల్ సేవా టికెట్లను జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.శ్రీవారి వార్షిక వసంతోత్సవం ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ వరకు జరుగునుంది. ఇందుకు సంబంధించిన సేవా టికెట్లను ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జనవరి 23వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం, గదుల కోటాను జనవరి 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల చేస్తారు.వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్ల కోటాను జనవరి 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటాను జనవరి 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.తిరుమల, తిరుపతిలో వసతి గదుల బుకింగ్ జనవరి 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.ఏప్రిల్ నెలకు సంబంధించి జనవరి 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతికి చెందిన శ్రీవారి సేవ కోటాను, మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, మధ్యాహ్నం 1 గంటలకు పరకామణి సేవ కోటాను విడుదల చేస్తారు.భక్తులు ఈ విషయాలను గమనించి ష్ట్రబిబిజూబ://బితితీబీజూజీబితిఎజీశ్రీజీతీతి. జీజూ.ఇనీల.తిని వెబ్ సైట్ లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## హైదరాబాద్ టూ జర్మనీ సర్వీసులు

**హైదరాబాద్ :** శంషాబాద్ (జీఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్‌కు కొత్త విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లుఫ్తాన్సా ఎయిర్లైన్స్ భాగస్వామ్యంతో డైరెక్ట్ ఫ్లైట్స్ ప్రారంభించారు. జనవరి 17న ప్రారంభమైన ఈ విమాన సర్వీస్ హైదరాబాద్‌ను ప్రపంచంతో అనుసంధానించడానికి ప్రయాణం, వాణిజ్యానికి గ్లోబల్ హబ్ గా మార్చడానికి మరో అడుగు పడింది. వారానికి ఐదు (సోమ, మంగళ, బుధ, గురు, శనివారాలు) ఒఊ 753 విమానం హైదరాబాద్ నుంచి 01:55 గంటలకు బయలుదేరి 07:05 గంటలకు జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్ నగరానికి చేరుకుంటుంది. ఫ్రాంక్ఫర్ట్ నుంచి విమానం ఒఊ 752 ఉదయం 10:55 గంటలకు బయలుదేరి రాత్రి 11:55 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇటీవల కాలంలో భారత్ నుంచి ఉత్తర అమెరికాకు నలభై శాతం మంది ప్రయాణికులు యూరోప్ లో విమానాశ్రయాలను రవాణా కేంద్రాలుగా ఎంచుకుంటున్నారు. లుఫ్తాన్సా విమానాల సౌకర్యవంతమైన జర్నీ వీరికి సరిపోతుంది, కనెక్టివిటీ సైతం పెరుగుతుంది. డ్రీమ్ లైనర్ యొక్క నిశ్శబ్ద క్యాబిన్ తగినంత స్థలం, కొత్త లైటింగ్ కాన్సెప్ట్ అండ్ సృజనాత్మక కిటికీలతో మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. డ్రీమ్ లైనర్ లోని ప్రయాణికులు మునుపెన్నడూ లేని విధంగా మెరుగైన ప్రయాణ అనుభవాన్ని ఆస్వాదించవచ్చులుఫ్తాన్సా ఎయిర్లైన్స్ తో ఫ్రాంక్ఫర్ట్ కు కొత్త విమాన సర్వీసులను ప్రారంభించడంపై జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పణికర్ హర్షం వ్యక్తం చేశారు. " ఈ కనెక్టివిటీ ఫ్రాంక్ఫర్టును ట్రాన్సిట్ పాయింట్గా లేదా విశ్రాంతి ప్రయాణాల కోసం సందర్శించే ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

దాంతోపాటు ఫ్రాంక్ఫర్ట్ ద్వారా ఐరోపా, యుఎస్‌ఎ, కెనడాతో పాటు దక్షిణ అమెరికాలోని చాలా గమ్యస్థానాలను గేట్ వే గా మారుతుందన్నారు. తమ ప్రయాణికులను హైదరాబాద్ నుండి ప్రపంచ గమ్యస్థానాలకు అనుసంధానించడం మా ప్రాధాన్యత అన్నారు. ఆ దిశగా ఇది ఒక ముందడుగు అని, హైదరాబాద్ విమానాశ్రయానికి ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు.తమ కొత్త హైదరాబాద్– ఫ్రాంక్ఫర్ట్ సర్వీసుతో భారత ప్రయాణికులకు ఐరోపాలోని ప్రధాన నగరాలకు, ఖండంలోని అతిపెద్ద నెట్వర్క్ కనెక్షన్లను అందిస్తున్నామని లుఫ్తాన్సా గ్రూప్ దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ జార్జ్ ఎటియిల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి తాజా సర్వీసుతో భారతదేశానికి తమ ట్రావెల్ కెపాసిటీ 14% పెరిగింది (2019 తో పోలిస్తే) అన్నారు. లుఫ్తాన్సాకు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన మార్కెట్ గా భారత్ మారిందన్నారు. గత 3 నెలల్లో భారత్ నుంచి ఐరోపాకు 2 కొత్త రూట్లలో సేవల్ని ప్రారంభినట్లు పేర్కొన్నారు. జనవరి 2023 నుంచి అక్టోబర్ మధ్య హైదరాబాద్ నుంచి యూరప్‌నకు దాదాపు 4,00,000 మంది ప్రయాణించారని, అంతకుముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 39 శాతం అధికం. ప్రయాణికుల డిమాండ్ పెరగడం ఈ కొత్త సర్వీసుకు కారణమైంది. 2022లో 6,70,000కు పైగా దరఖాస్తుల సమర్పణతో స్కెంజెన్ వీసా దరఖాస్తులలో భారత్ ప్రపంచ వ్యాప్తంగా 3వ స్థానంలో ఉంది.బోయింగ్, ఎయిర్ బస్ లాంటి దిగ్గజాలకు నిలయమైన ఏరోస్పేస్, డిఫెన్స్ పవర్ హౌస్‌గా ఎదుగుతున్న హైదరాబాద్ లో వచ్చే ఐదేళ్లలో ప్యాసింజర్ విమానాల ఉత్పత్తి రెట్టింపు కానుంది. 5 లక్షల మందికి పైగా నైపుణ్యం కలిగిన మేధావులను కలిగి ఉన్న గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలకు భారత టెకీలు సీఈవోగా సేవలు అందిస్తున్నారు. సిలికాన్ ను మించిన హైదరాబాద్ సామర్థ్యం వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్ గా, ఫార్మా, లైఫ్ సైన్సెస్ కు దిక్సూచిగా, అంతర్జాతీయ పెట్టుబడులను గణనీయంగా ఆకర్షించింది.

## ర్యాష్ డ్రైవింగ్ కేసులో షకీల్...

**హైదరాబాద్:** గతేడాది డిసెంబరులో హైదరాబాద్ లోని ప్రజాభవన్ ముందు జరిగిన ర్యాష్ డ్రైవింగ్ లో కీలక మలుపు జరిగింది. ఈ కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పేరును కూడా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో జోడించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రహీల్ అర్ధరాత్రి ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజా భవన్ ఎదుట బారికేడ్లను ఢీకొన్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఘటన జరిగిన వెంటనే రహీల్ దుబాయ్ పారిపోయేందుకు 10 మంది సాయం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు.రహీల్‌కు సాయం చేసిన ఇద్దరిని పంజాగుట్ట పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. అర్బాజ్, సోహెల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు కూడా తరలించారు. మరో ముగ్గురు పారిపోయినట్లుగా పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు. ఇప్పటికే రహీల్‌పై పోలీసులు ఎల్‌వోసీ జారీ చేశారు. దుబాయ్ లోఉన్న రహీల్ ను వెనక్కి రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు ర్యాష్ డ్రైవింగ్ కేసులో ఇరుక్కున్నాడు. ఈ ఘటన రెండు రోజులు ఆలస్యంగా వెలుగుచూసింది. డిసెంబరు 23న అర్ధరాత్రి దాటాక 2.45 గంటల సమయంలో అత్యంత వేగంతో ఓ బీఎండబ్ల్యూ కారు (టూ 13 ఇ 0777) ప్రజాభవన్ ఎదుట ట్రాఫిక్ నియంత్రణ కోసం అడ్డుగా ఉంచిన బారికేడ్లను ఢీకొట్టి ముందుకు వెళ్లింది.ఈ ఘటనలో బారికేడ్లు పూర్తిగా ధ్వంసం కాగా, వాహన వేగానికి కారు ముందు భాగం బాగా దెబ్బతిన్నది.ఈ బీఎండబ్ల్యూ కారు బీభత్సం సృష్టించిన ఘటనలో షకీల్ కుమారుడి పేరును కూడా చేర్చారు. ఈ విషయాన్ని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే తనయుడ్ని తప్పించారని ప్రచారం ఉన్నందున స్వయంగా డీసీపీ దీనిపై వివరణ ఇచ్చారు. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు రహీల్ అని డీసీపీ చెప్పారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని.. మిగతా వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లుగా డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. గతంలో కూడా ఓ ప్రాంతంలో కారుతో విధ్వంసం సృష్టించి రాహిల్ ఒకరి మరణానికి కారణమయ్యాడని డీసీపీ పేర్కొన్నారు.ప్రజా భవన్ ఎదురుగా రోడ్డుపై న్యూ ఇయర్ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్స్ ఉన్నాయని, వాటిని అతి వేగంగా వచ్చి అతను కారుతో ఢీకొన్నాడని వివరించారు. ఆ సమయంలో కారులో ఇద్దరు యువకులతో పాటు ఇద్దరు యువతులు ఉన్నారని చెప్పారు. వీళ్లంతా కాలేజీ స్టూడెంట్స్ అని చెప్పారు. అయితే, ఈ కేసు నమోదు సమయంలో అసలు నిందితుడైన బోధన్ మాజీ ఎమ్మెల్యేను మరొకరి పేరును చేర్చినట్టు ఆరోపణలు వచ్చాయి. పంజాగుట్ట పోలీసులు మాత్రం.. డ్రైవింగ్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని వైద్యపరీక్షల నిమిత్తం ట్రాఫిక్ పోలీసులకు అప్పగించినట్టు చెప్పారు. కానీ, ప్రమాద సమయంలో కారు ఆగగానే అందులో నుంచి ఒకరు పరారయ్యారని చెప్పారు. మరో యువకుడిని పట్టుకున్నారు. అతడిని పరీక్షించి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి.. మద్యం తాగలేదని గుర్తించారు. అయితే, మాజీ ఎమ్మెల్యే ఆదేశంతో తన కుమారుడి ఇంట్లో పనిచేసే డ్రైవర్ తానే కారును డ్రైవ్ చేసినట్లుగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి లొంగిపోయాడని పోలీసులు తెలిపారు.

## తమ్మినేని హెల్త్ బులెటిన్ విడుదల

**హైదరాబాద్ :** సీపీఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అస్వస్థతకు లోనయ్యారు. ఖమ్మంలో ఉండగా తమ్మినేని వీరభద్రానికిఒక్కసారిగా ఛాతీలో నొప్పి వచ్చింది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించేందుకు ఖమ్మంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు తమ్మినేనికి కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ టెస్టుల అనంతరం ఆయనను హైదరాబాద్ తరలించాలని సూచించారు.ఖమ్మం వైద్యుల సూచన మేరకు తమ్మినేని వీరభద్రాన్ని మెరుగైన ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఐసీయూలో ఉంచి సీపీఎం నేతకు చికిత్స అందిస్తున్నారు. అయితే తమ్మినేని ఆరోగ్యంపై ఆందోళన చెందవద్దని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని పార్టీ రాష్ట్ర కమిటీ కార్యాలయం తెలిపింది. విశ్రాంతి అవసరమని తమ్మినేనికి వైద్యులు సూచించారని, ఆయనను కలిసేందుకు పార్టీ కార్యకర్తలు ఆస్పత్రి వద్దకు రావొద్దని ఓ ప్రకటనలో సూచించారు. తమ్మినేనికి గుండెపోటు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతోన్న తమ్మినేని వీరభద్రాన్ని ఆయన పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కోలుకుని, త్వరలోనే ఆయన ఇంటికి వస్తారని ఆందోళన చెందవద్దంటూ తమ్మినేని కుటుంబ సభ్యులకు హరీష్ రావు ధైర్యం చెప్పారు.

తమ్మినేని ఆరోగ్యంపై హెల్త్ బులిటెన్ విడుదల చేసిన ఏఐజీ హాస్పిటల్

ఏఐజీ హాస్పిటల్ తమ్మినేని వీరభద్రం ఆరోగ్యంపై హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. తమ్మినేనిని వెంటిలేటర్ సపోర్ట్ తో ఖమ్మం నుంచి ఏఐజీ హాస్పిటల్ కు తరలించారు. ఆయన గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. తమ్మినేనికి మందులతో చికిత్స అందిస్తున్నాం, రక్తపోటు మెరుగుపడుతుందని తెలిపారు. ఊపిరితిత్తుల నుంచి నీరు తొలగించడానికి ప్రయత్నిస్తున్నాం అని పేర్కొన్నారు. తమ్మినేని వీరభద్రం పరిస్థితి విషమంగానే ఉందని.. డాక్టర్ సోమరాజు, డాక్టర్ డివిఎన్ కుమార్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నాం అని హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

## కోడికత్తి కేసులో జగన్ కోర్టుకు రావాల్సిందే

**విజయవాడ :** కోడి కత్తి కేసులో రిమాండు ఖైదీగా ఉన్న జనుపల్లె శ్రీనివాసరావును జైలు నుంచి విడుదల చేయాలని అతని తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు డిమాండ్ చేశారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో వారు మీడియాతో మాట్లాడారు. తన తమ్ముడు శ్రీనివాస్‌ను అడ్డుపెట్టుకుని జగన్ ఎన్నికల్లో సీఎం అయ్యారు కానీ దళితుడు అనే కారణంతో శ్రీనివాస్‌పై అందరూ వివక్ష చూపుతున్నారన్నారని శ్రీనివాస్ అన్న సుబ్బరాజు ఆవేదన వ్యక్తం చేశారు. కోడికత్తి కేసులో తన కుమారుడు సుమారు ఐదేళ్లుగా జైల్లో మగ్గిపోతున్నాడని నిందితుడు శ్రీనివాసరావు తల్లి సావిత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతడికి ఏమవుతుందోనని భయంగా ఉందని కన్నీరు పెట్టుకున్నారు. విశాఖ జైలులో గురువారం నుంచి నిరాహారదీక్ష చేయనున్నట్లు శ్రీనివాసరావు తమకు చెప్పినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలని సావిత్రి కోరారు. నిందితుడు దళితుడు కాబట్టే ఇప్పటివరకు న్యాయం జరగలేదని అతడి సోదరుడు సుబ్బరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సాక్ష్యం చెప్పేందుకు సీఎం జగన్ కోర్టుకు రావడం లేదన్నారు. "సీఎం మా జిల్లాకు వస్తే ఒక రోజు ముందే మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారు. శ్రీను ఫోన్ చేసి జైలులో నిరాహారదీక్ష చేపడుతున్నట్లు చెప్పాడు. మా కుటుంబం కూడా విజయవాడలో దీక్ష చేపడుతుంది. గురువారం దుర్గమ్మ దర్శనం చేసుకుని దీక్షకు కూర్చుంటాం" అని తెలిపారు.కోడికత్తి కేసులో గత ఐదేళ్లుగా నిందితుడు జనిపల్లి శ్రీనివాస్ అలియాస్ కోడికత్తి శీను జైలులోనే మగ్గుతున్నారు. బాధితుడిగా ఉన్న సీఎం జగన్ నిరభ్యంతర పత్రం ఇవ్వాలని, బెయిల్‌కు అడ్డంకులు తొలగించాలని అభ్యర్థించినప్పటికీ సీఎం జగన్ ?పందించలేదు. దీంతో శ్రీనివాస్ నేటికి కూడా రిమాండ్ ఖైదీగానే జైల్లో ఉండిపోయాడు. ఈ క్రమంలో తనకు న్యాయం జరిగే వరకూ జైలులోనే దీక్ష చేస్తానని శీను కుటుంబసభ్యులకు చెప్పారు. ఈ కేసులో సీఎం జగన్ బాధితుడు. ఆయన కోర్టుకుహాజరై.., జరిగిందేమిటో వాంగ్మూలం ఇస్తే కేసు విచారణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు కానీ సీఎం జగన్ హాజరు కావడంలేదు.ఈ కారణంతోనే నిందితునికి బెయిల్ రావడం లేదని లాయర్ చెబుతున్నారు. విశాఖపట్నం ఎయిర్ పోర్టులో వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి కేసు విచారణపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. కేసులో లోతైన విచారణ జరపాలిని బాధితుడు జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. గతంలో ఎన్ఐఏ కోర్టు తోసిపుచ్చడంతో ఎన్ఐఏ కోర్టు ఉత్తర్వులను హైకోర్టులో జగన్ సవాల్ చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎన్ఐఏకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసు విచారణ వాయిదా పడింది. శీను దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లకు మోక్షం కలగడం లేదు. గతంలో శీను తల్లి సీజేఐకి.. రాష్ట్రపతికి లేఖ రాసినా ప్రయోజనం లేకపోయింది.

## స్టాక్ మార్కెట్ ఢమాల్

**ముంబై :** ఉదయం నష్టాల్లోనే ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. సాయంత్రం ట్రేడింగ్ ముగిసే సమయానికి భారీ నష్టాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 1628 పాయింట్లు లేదా 2.23 శాతం తగ్గి.. భారీ నష్టంతో 71500 వద్ద ముగిసింది. నిఫ్టీ 460 పాయింట్లు లేదా 2.09 శాతం నష్టంతో 21572 వద్ద ముగిసింది. గత 16 నెలల కాలంలో సూచీలు ఇంతలా దిగజారడం ఇదే అని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో, బీఎస్ఈలో అన్ని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.33 లక్షల కోట్లు తగ్గి రూ.370.62 లక్షల కోట్లకు చేరింది.బెంచ్‌మార్క్ సూచీలలో అత్యధిక ప్రాధాన్యం ఉన్న స్టాక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 8.5 శాతానికి దిగువన ముగిసింది. వరుసగా రెండో త్రైమాసికంలో స్థిరమైన మార్జిన్‌లను నివేదించిన తర్వాత 2020 మార్చి 23 నుంచి పోల్చితే అత్యధిక శాతం పడిపోయింది. ఉదయం సెషన్ ప్రారంభమైన వెంటనే షేరు ధర దాదాపు 7 శాతం పడిపోయింది. మూడో త్రైమాసికంలో హెచ్డీఎఫ్సీ నికర లాభం 34 శాతం పెరిగనప్పటికీ, లోన్ గ్రోత్, మార్జిన్లపై ఇన్వెస్టర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో హెచ్డీఎఫ్సీ బ్యాంకు షేరు ధర ఒక్క రోజే ఈ స్థాయిలో పడిపోయింది.

పశ్చిమాసియాలో ఆందోళనలు, వడ్డీ రేట్లలో కోతతో ఆశలు సన్నగిల్లడం, దేశీయ సూచీల్లో ప్రధాన లిస్టెడ్ కంపెనీ అయిన హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు భారీ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోవడం లాంటి కారణాలతో మార్కెట్లు డీలా పడ్డాయి. ఇటీవల వరుస లాభాలతో మార్కెట్లు జీవితకాల గరిష్ఠాలకు చేరిన వేళ మదుపరులు లాభాల కోసం.. అమ్మకాలకు దిగడం కూడా మరో కారణంగా తెలుస్తోంది.

## ఇదే కథ , ఇదే కథ నా కథ...

**– విజయనగరంలో దారుణం**

**విజయనగరం :** విజయనగరం జిల్లాలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. భార్య మృతదేహాన్ని భర్త కొంతమేర బైక్ పై, మరి కొంత దూరం డోలిలో స్వగ్రామానికి తరలించిన హృదయ విధార ఘటన అందరినీ కలిచివేస్తుంది. ఎస్ కోట మండలం చిట్టెంపాడుకి చెందిన మాదల గంగన్న, గంగమ్మ లకు ఆరు నెలల కుమారుడు ఉన్నాడు. అకస్మాత్తుగా వారి కుమారుడు అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం స్వగ్రామం చిట్టెంపాడు గిరిశిఖర గ్రామం నుండి కొండ దిగువన ఉన్న దబ్బగుంట వరకు రహదారి సౌకర్యం లేకపోవడంతో అతి కష్టం మీద కుమారుడిని డోలిలో క్రిందకి చేర్చి అక్కడ నుండి విశాఖ ఆస్పత్రికి తరలించారు. అయితే గంగన్న కుమారుడు చికిత్స పొందుతూనే తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలోనే మృతి చెందాడు. కుమారుడు మృతి విషయం తెలుసుకున్న తల్లి గంగమ్మ తీవ్ర మనస్థాపానికి గురై ఆమె కూడా అనారోగ్యానికి గురైంది. దీంతో వెంటనే గంగన్న తన భార్యను తీసుకొని డోలి సహాయంతోనే చిట్టెంపాడు నుండి కొండ దిగువన ఉన్న దబ్బగుంట వరకు చేర్చి అక్కడ నుండి విశాఖ ఆసుపత్రికి తరలించారు.గంగమ్మ కూడా చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మరణించింది. వారం రోజుల వ్యవధిలో భార్యతో పాటు ఉన్న ఒక్కగానొక్క కొడుకు మృతి చెందటంతో కన్నీరు మున్నీరుగా రోదించాడు గంగన్న. ఇక చేసేదిలేక గంగమ్మ మృతదేహాన్ని విశాఖ ప్రైవేట్ ఆస్పత్రి నుండి స్వగ్రామానికి తరలించేందుకు సిద్ధమయ్యాడు. అందుకోసం ఎస్ కోట వరకు ఆటోలో తీసుకెళ్ళాడు. అలా మృతదేహాన్ని ఎస్ కోటలో దించి అక్కడ నుండి ఆటో డ్రైవర్ వెనుతిరిగాడు. అయితే ఎస్ కోట నుండి కొండ దిగువన ఉన్న దబ్బగుంట వరకు మరో ఆటోలో తరలించేందుకు గంగన్న వద్ద డబ్బులు లేవు. దీంతో స్నేహితుడి బైక్ పైనే కూర్చోబెట్టి నానా అవస్థలు పడుతూ కొండ దిగువన ఉన్న దబ్బగుంటకి మృతదేహాన్ని తరలించాడు.అనంతరం అక్కడ నుండి కొండ మీద ఉన్న తన స్వగ్రామమైన చిట్టెంపాడుకి డోలి సహాయంతోనే సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర రాళ్లు రప్పల మధ్య అనేక అగచాట్లు పడి భార్య గంగమ్మ మృతదేహాన్ని ఇంటికి తరలించాడు. గంగన్న కష్టాన్ని చూసిన స్థానికులకు ఏడుపు ఆగలేదు. గంగన్న భార్య మృతదేహాన్ని బైక్ పై తరలిస్తుంటే స్థానికులందరూ ప్రేక్షక పాత్ర పోషించారే తప్పా ఏ ఒక్కరూ మానవత్వంతో సహాయం చేసేందుకు ముందుకు రాలేదు.అయితే దశాబ్దాలుగా చిట్టెంపాడుకు రహదారి మార్గం లేకపోవడంతో సమయానుకూలంగా చికిత్స అందించలేక అనేకమంది మృత్యువాత పడ్డారని చెప్తున్నారు గ్రామస్తులు. ప్రస్తుతానికి గంగమ్మ అలాగే గంగమ్మ కుమారుడు కూడా సకాలంలో చికిత్స అందకే మృతి చెందారని చెబుతున్నారు స్థానికులు. ప్రస్తుతం గంగమ్మ మృతదేహాన్ని బైక్ తో పాటు డోలి పై స్వగ్రామానికి తరలించిన ఘటన జిల్లాలో సంచలనంగా మారింది.

## ఐదు రాష్ట్రాల్లో జనవరి 22న సెలవు

**లక్నో :** అయోధ్య ఉత్సవాన్ని పురస్కరించుకుని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు స్కూల్స్‌కి అధికారికంగా సెలవు ప్రకటించాయి. జనవరి 22న పబ్లిక్ హాలిడే డిక్లేర్ చేశాయి. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని అందరూ చూసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. స్కూళ్లతో పాటు అన్ని సంస్థలకూ ఆ రోజు సెలవు ఇచ్చాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ అపురూప వేడుకను అందరూ జరుపుకోవాలని ప్రభుత్వాలు సూచించాయి. ఇప్పటికే అయోధ్యలో సందడి వాతావరణం కనిపిస్తోంది. ప్రాణప్రతిష్ఠకు ముందు జరగాల్సిన కీలక పూజలు, కార్యక్రమాలు జరుగుతున్నాయి. వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. ఈ వేడుక అందరికీ గుర్తుండిపోయేలా చేయాలని యూపీ ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. అందుకే..జనవరి 22న పబ్లిక్ హాలిడే ప్రకటించింది.ఉత్తర్‌ప్రదేశ్‌రామ మందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రోజంతా మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి.మధ్యప్రదేశ్‌జనవరి 22న స్కూళ్లకు సెలవు ప్రకటించింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఆదేశాలిచ్చారు. ఆ రోజు ప్రజలందరూ ఈ వేడుకను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఆ రోజు డ్రై డే గా ప్రకటించారు. అన్ని లిక్కర్ షాప్స్ మూసేయాలని తేల్చి చెప్పారు.గోవాజనవరి 22న ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని స్కూల్స్‌కీ సెలవు ప్రకటించింది గోవా ప్రభుత్వం. అయోధ్య ఉత్సవం సందర్భంగా అందరూ ఈ వేడుక జరుపుకోవాలని సూచించింది. సెలవు డిక్లేర్ చేస్తున్నట్టు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు.ఛత్తీస్‌గఢ్‌జనవరి 22న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి విష్ణు దేవ్‌సాయి సోషల్ మీడియాలో అధికారికంగా ప్రకటన చేశారు. ఇప్పుడు అంతటా రామనామమే మారుమోగుతోంది. అయోధ్య ఉత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 22న అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం"

– విష్ణు దేవ్‌సాయి, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి

హరియాణాఅటు హరియాణా ప్రభుత్వం కూడా జనవరి 22న సెలవు ప్రకటించింది. మద్యం దుకాణాలు తెరవడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. అయోధ్య ఉత్సవానికి వెళ్లాలనుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా రైళ్ల రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టింది. ఇందుకోసం రైల్వే ట్రాక్ డబ్లింగ్ (సింగిల్ ట్రాక్ డబ్లింగ్), విద్యుదీకరణ పనులు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా జనవరి 16 నుంచి 22 వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుతో సహా 10 ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు చేసింది. దూన్ ఎక్స్‌ప్రెస్ సహా 35 రైళ్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో దారి మళ్లించింది. పనులు వేగంగా పూర్తి చేసి రామమందిరం ప్రారంభానికి అందుబాటులోకి తీసుకొచ్చేలా శరవేగంగా పనులు చేపడుతోంది.

## అయోధ్యకు చేరుకున్న బాల రాముడు

**లక్నో :** ఆధ్యాత్మిక వైభవంతో అయోధ్య రామమందిరం విరాజిల్లుతోంది. రాముడి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నాటి రాముడి వైభవాన్ని తలపించేలా, కీర్తిని చాటాలే కార్యక్రమాలు జరుగుతున్నాయి. బాలరాముని ప్రాణప్రతిష్ఠకు సంబంధించిన కార్యక్రమాలు మంగళవారం శాస్త్రోక్తంగా మొదలయ్యాయి. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాల్లో ఈరోజు (బుధవారం) కీలకఘట్టం జరగనుంది. బాలరాముని విగ్రహాన్ని అయోధ్య ఆలయ ప్రాంగణంలోకి తీసుకురానున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్మించిన యాగ మండపంలో పూజలు ప్రారంభమవుతాయి. రామ్‌లల్లా ఉత్సవ విగ్రహ క్రతువులు మంగళవారం ప్రాయశ్చిత్త పూజలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా ప్రాయశ్చిత్త పూజలను నిర్వహించారు. దాదాపు మూడు గంటల పాటు ఈ ప్రాయశ్చిత్త పూజలు చేపట్టారు. అనంతరం అనిల్ మిశ్రా సరయూ నదిలో పుణ్యస్నానం చేశారు. తరువాత విగ్రహ నిర్మాణ స్థలంలోనూ పూజలు చేశారు. బాలరాముని విగ్రహాన్ని శుద్ధి చేస్తూ, కళ్లకు గంతలు కట్టారు. వీటిని జనవరి 22న తెరవనున్నారు.ఆచార్య అరుణ్ దీక్షిత్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు వివేక్ సృష్టి ప్రాంగణంలో ప్రాయశ్చిత్త పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన అతిథి అనిల్ మిశ్రా దంపతులు, శిల్పి అరుణ్ యోగిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ తయారీలో ఉలి, సుత్తి, ఇతర పరికరాలను ఉపయోగించారు. విగ్రహాలను రూపుదిద్దే క్రమంలో దేవుడికి గాయం తగిలిందన్న భావనతో క్షమాపణలు కోరుతూ పూజలు చేశారు. ప్రాయశ్చిత్త పూజలో భగవంతుడిని క్షమాపణలు కోరారు. అనంతరం అనిల్ మిశ్రా దంపతులు సరయూ తీరానికి చేరుకుని దశవిధ స్నానం చేశారు. ఈ సమయంలో ప్రాయశ్చిత్త పూజలకు సంబంధించిన మంత్రోచ్చారణలు ప్రతిధ్వనించాయి. ప్రాణప్రతిష్ట దాకా నిరంతరాయంగా కొనసాగుతాయని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది.

**వారి చేతుల మీదుగానే కార్యక్రమాలు** బాలరాముడి ప్రతిష్టాపనకు సంబంధించిన సంప్రదాయ క్రతువులు ట్రస్టు సభ్యుడు అనిల్ మిశ్రా, ఆయన భార్య ఉషా మిశ్రా ఉభయకర్తలుగా వ్యవహరిస్తున్నారు. ఆలయ ప్రారంభోత్సవం జరిగే కార్యక్రమాలకు ప్రతినిత్యం వారే ఉభయకర్తలుగా ఉంటారని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది. అయోధ్యలో అనుష్ఠానానికి శ్రీకారం చుట్టామని, ఆలయ ప్రాణప్రతిష్టకు దేవుళ్లందరి అనుగ్రహాన్ని అర్థిస్తూ మొత్తం 11 మంది పూజారులు క్రతువులు ప్రారంభించారని ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ తెలిపారు. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి 8 వేల మంది అతిథులు హాజరవుతారని అంచనా. వీరిలో కొద్ది మందిని మాత్రమే గర్భాలయంలోకి అనుమతిస్తామని ఆలయ కమిటీ పేర్కొంది. గణేశ్వర్ శాస్త్రి ద్రవిడ్ ఆధ్వర్యంలో 121 మంది ఆచార్యులు ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తారని కమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమాలకు కాశీకి చెందిన లక్ష్మీకాంత్ దీక్షిత్ ప్రధాన ఆచార్యుడిగా వ్యవహరించబోతున్నారు.

## ఉట్నూరులో ఇంటర్ లీగ్ పోటీలు

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో బుధవారం ఇంటర్ లీగ్ సొసైటీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గిరిజన, సాంఘీక, బీసీ,జనరల్, మైనారిటీ సొసైటీలకు చెందిన 5వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

ఈ పోటీలను ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్ లు ప్రారంభించారు. ఈ క్రీడోత్సవానికి గిరిజన సంక్షేమ కార్యదర్శి వెంకట్ నర్సింహారెడ్డి, ఐటీడీఏ పీవో చాహత్ బాజ్ పై, సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి నవీన్ నికోలాస్ హాజరైయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టకున్నాయి.

## పని చేస్తున్న ఇంటికే కన్నం వేసిన ముఠా అరెస్ట్

**హైదరాబాద్** పని చేస్తున్న ఇంటిలో దొంగతనం చేసిన గ్యాంగ్ ను పోలీసులు అరెస్టు చేసారు. కొల్లూరు లోని ముప్పా హోమ్స్ లోని విల్లా నెంబర్ 188 లో ప్రభాకర్ మల్లిక్ పని చేస్తున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో డిసెంబర్ 21వ తేదీన ఇంట్లో ఉన్న కేజీ బంగారం 6 లక్షల 50 వేల నగదుతో పరారు అయ్యాడు. అతనికి సహకరించిన మరో ముగ్గురు నిందితులను మాదాపూర్ జోన్ పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితుడు రెండు నెలల క్రితమే బాధితురాలు సుజాత ఇంట్లో పనికి చేరాడు. నమ్మకంగా పనిచేస్తూ డిసెంబర్ 21న ఇంట్లో ఉన్న బంగారు నగలు, నగదును చోరీ చేసి పారిపోయాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన కొల్లూరు పోలీసులు నలుగురు దొంగలను అరెస్ట్ చేసారు.

## ఫైబర్నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్పై జరగని విచారణ

**న్యూఢిల్లీ** ఫైబర్నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్పై జరగవలసిన విచారణ బుధవారం జరగలేదు. ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ రోజు సిజెఐ బెంచ్ ముందు విచారణకు రావాల్సి వుంది. ఫైబర్నెట్ కేసును ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది ప్రస్తావించారు. ఇవాళ బెంచ్ కూర్చోవడం లేదని తెలిపిన జస్టిస్ అనిరుద్ధ బోస్, విచారణకు మరో తేదీ ఇస్తామని తెపారు.

## ఘనంగా మూలస్థాన ఎల్లమ్మ మహోత్సవాలు

**తిరుపతి** తిరుపతి జిల్లా చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో సంక్రాంతి కొండ చుట్టూ మహోత్సవాలు జరుగుతుండడంతో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన తనయుడు తుడా చైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అమ్మవారికి సారె బహుకరించారు. ఈ సందర్భంగా చంద్రగిరి కోదండ రామస్వామి ఆలయం నుంచి ర్యాలీగా ఎమ్మెల్యే, తుడాచైర్‌మెన్ సారె తీసుకొచ్చిన అనంతరం శ్రీమూలస్థానమ్మను దర్శించుకున్నారు. మహోత్సవాల సందర్భంగా గ్రామదేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## లిపిన జస్టిస్ అనిరుద్ధ బోస్

**– ఎన్నికల్లో వైకాపా ఓటమి ఖాయం**

**గుంటూరు** వచ్చే ఎన్నికల్లో వైకాపా చాప చుట్టేయడం ఖాయమని తెలుగుదేశం నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. జగన్ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యమైందన్న ఆయన....పంట నష్టపోయి రైతులు ఇబ్బందిపడుతుంటే ఏనాడైనా పరామర్శించారా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం పట్టని వ్యక్తి... ముఖ్యమంత్రిగా ఉన్నారంటూ మండిపడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చి... రాజధాని లేని రాష్ట్రంగా మార్చారంటూ తప్పుబట్టారు. చంద్రబాబు పై పెట్టిన తప్పుడు కేసులు భవిష్యత్తులో జగన్ మెడకు ఉరి తాళ్లు కానున్నాయని యరపతినేని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లాంబోర్గిని కారు హల్ చల్

**– పోలీసుల వేట**




**హైదరాబాద్** సంక్రాంతి పండగ సందర్భంగా చాలామంది సొంతూళ్లకు వెళ్లడంతో నగర రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఇంకేముంది.. పలువురు బడాబాబులు ఖరీదైన కార్లు, బైక్లకు పని చెప్పారు. సైలెన్సర్లు మార్చి భారీ శబ్దాలతో రోడ్లపై వేగంగా దూసుకెళ్తూ ఇతరులను ఇబ్బందులకు గురిచేశారు. ఆదివారం రాత్రి బంజారాహిల్స్ రోడ్డునెంబర్?1 నుంచి లాంబోర్గిని కారు (టీఎస్09 జీడీ 9777)లో ఓ యువకుడు మితిమీరిన వేగంతో, భారీ శబ్దంతో దూసుకెళ్లి న్యూసెన్స్ సృష్టించాడు. ఈ కారును ఓ యువకుడు ఫొటోలు తీశాడు. 'కారు మాత్రమే నీది.. రోడ్డు కాదు' అంటూ ట్వీట్ చేయడంతో వైరల్గా మారింది. సోమవారం రోజంతా సోషల్ మీడియాలో ఈ ట్వీట్ చక్కర్లు కొట్టడంతో పోలీసు ఉన్నతాధికారులు స్పందించారు. సదరు కారు నడిపిన యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు సుమోటో కేసు నమోదు చేశారు. లాంబోర్గిని కారును సీజ్ చేయాలని అధికారులను ఆదేశించడంతో పోలీసులు వేట ప్రారంభించారు. ట్వీట్ చూసిన సదరు కారు నడిపిన యువకుడు తన మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పతాగి.. యాక్సిడెంట్ చేసి..



**హైదరాబాద్** బంజారాహిల్స్, పబ్ లో స్నేహితులతో కలిసి తప్పతాగాడు. మద్యం మత్తులో యాక్సిడెంట్ చేశాడు. కేసు నుంచి తప్పించుకునేందుకు పోలీసుల కళ్లుగప్పే ప్రయత్నంచేశాడు. కేసునే తారుమారు చేసేందుకు యత్నించిన ఆ నిందితుడు ఎట్టకేలకు నిఘా నేత్రంలో దొరికిపోయాడు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ఇల్లందు శ్రీకాంత్ సోమవారం అర్ధరాత్రి వరకు హైటెక్ సిటీ నోవాటెల్ హోటల్లోని ఓ పబ్లో స్నేహితులతో కలిసి మద్యం సేవించాడు. సిట్టింగ్ ముగిసిన తర్వాత అతడి వెంట వచ్చిన స్నేహితుడు నర్సింహాను పంజాగుట్టలో డ్రాప్ చేశాడు. తిరుగు ప్రయాణంలో మద్యం మత్తులో వేగంగా కారు నడుపుతూ.. బంజారాహిల్స్ రోడ్ నం.3లోని గ్రీన్ మాస్క్ (మసీదు) గోడను ఢీకొ ట్టాడు. దీంతో గోడ కూలిపోయింది. నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యా ప్తలో ఉండగా, ప్రమాదానికి కారకుడను తానేనంటూ నాగార్జున అనే వ్యక్తి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

**దర్యాప్తులో బయటపడ్డ వాస్తవాలు..** ఇదిలా ఉండగా, నాగార్జునను అరెస్టు చేసిన కొద్ది సేపటికే శ్రీకాంత్ పోలీసు స్టేషన్కు వచ్చాడు. అతడి స్నేహితుడినని, సాయం చేసేందుకు వచ్చానని చెప్పాడు. అతడి ఒంటిపై ఉన్న గాయాలు, ప్రవర్తనలో తేడా కనిపించింది. ప్రజాభవన్ వద్ద ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో పోలీసులు ఈ కేసును బంజారాహిల్స్ డీఐ జాకీర్ హుస్సేన్ లోతుగా దర్యాప్తు చేశారు. ప్రమాదం జరిగిన తీరును సీసీ ఫుటేజీల ద్వారా పరిశీలించగా, పోలీసుల ఎదుట లొంగిపోయిన నాగార్జున ఆ సీనులోనే లేడని, కారు నడిపిన వ్యక్తి ఇల్లందు శ్రీకాం త్గా పోలీసులు గుర్తించారు. పోలీసుల కళ్లు గప్పి కేసును తారుమారు చేసేందుకు నిందితుడు యత్నించాడని తేల్చారు. బ్రీత్ అనలై జింగ్ పరీక్ష చేయగా 126/100 ఎంఎల్గా నిర్ధారణ జరిగింది. దీంతో పోలీసులు నింది తుడిపై 308, 427, 279, 201, 203, 419 రెడ్విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## తిరుమల పురాతన కట్టడాలను భావితరాలకు అందించాలి

**తిరుమల** హిందువులు 500 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆయోధ్యా రామాలయం ప్రారంభోత్సవం మరో 5 రోజుల్లో జరగబోతుంది. ఆ అమృత ఘడియలు కోసం యావత్ హిందులోకం ఎదురుచూస్తోందని బిజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి అన్నారు.

ఓ వైపు దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా ఆలయాలు నిర్మాణాలు జరుగుతుంటే మన దురదృష్టం ఏపీలో మాత్రం వందల దేవాలయాలు ధ్వంసం చేయబడ్డాయి. పునఃనిర్మించడంతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందుతుంది.

800 సంవత్సరాల చరిత్ర కలిగిన తిరుమల పార్వేట మండపం కాలగర్భం కలిసిపోయింది. తిరుమల, తిరుపతిలో ఉన్న పురాతన మండపాలను పరిశీలించేందుకు కేంద్ర పురావస్తు శాఖ నుండి ముగ్గుల సభ్యుల కమిటీ నేడు వచ్చింది. అలిపిరి పాదాల మండపం , మరికొన్ని పురాతన మండపాలతో పాటు ఇటీవల టీటీడీ జీర్ణోధరణ చేసిన పార్వేట మండపాన్ని పరిశీలించవల్సిందిగా కమిటీని కోరుతానని అన్నారు.

కాకతీయ కట్టడాలు సంరక్షించుకున్న తరహాలో తిరుమలలోని పురాతన కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత టీటీడిపై ఉందని అన్నారు.

# బండి సంజయ్ నోటికొచ్చినట్లు బీఆర్ఎస్‌పై బురదజల్లుడు మానుకోవాలి

**– మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్**



**కరీంనగర్** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకి లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేయకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని కూల్చుతారని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం కూలబోతుంది అని హెచ్చరిక చేయడం, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేద్దాం అని మాట్లాడడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య ఇంట్లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ కు లేదని, 39 మంది ఎమ్మెల్యేలు, శాసనమండలిలో మెజారిటీ సభ్యులతో బీఆర్ఎస్ బలమైన ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని అన్నారు. అనవసరంగా బీఆర్ఎస్ పార్టీపై బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలు సరికాదని..బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యాసంగి నుంచి క్వింటాలు కు?500, రైటుభరోసా పథకం ద్వారా ?15000లు,, కళ్యాణలక్ష్మి ద్వారా ? లక్షతో పాటు తులం బంగారం, 2లక్షల రుణమాఫీ వంటి హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారని పేర్కొన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్న కాంగ్రెస్ హామీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ల సాయం చేస్తామన్నారు. 200ల యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ చేస్తామన్నారు. కరెంటు బిల్లు కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ కడతారని స్వయానా సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభల్లో మాట్లాడినారని పేర్కొన్నారు.

ప్రజలారా జాగ్రత్తగా ఉండండి. 14ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోట్లాడి తెచ్చుకోవడం జరిగిందని..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 24 గంటల విద్యుత్, బీడుభూములకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని,మిషన్ కాకతీయ ద్వారా 44వేల చెరువులు మరమ్మతులు చెశామని తెలిపారు. ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వం వంద రోజుల్లో 200 యూనిట్ల కరెంటు, తులం బంగారం, మహాలక్ష్మి ద్వారా 2500, ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం?5లక్షల సాయం వంటి హామీలు నెరవేర్చకుంటే ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పోరాటం తప్పకుండా చేస్తోందన్నారు. కాంగ్రెస్ పై ప్రజలు ఎన్నో ఆశలతో ఓట్లు వేశారు..ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గెలిపించండి

**పెద్దపల్లి** పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రొఫెసర్ నతాని మేలు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గం వలస నాయకులతో నిండిపోయిందన్నారు. వారికి అడ్డ కాకూడద న్నారు. ఎంపీ అభ్యర్థులు దాదాపు అందరూ ఈ నియోజకవర్గంతో సంబంధం లేని వారు కాగా వీరి వల్ల ఈ నియోజకవర్గము వెనుకబడి పోయింద న్నారు. విద్యా, వైద్య రంగాల్లో చూస్తేతే ప్రభుత్వం జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలు చాలా తక్కువ అందరూ వరంగల్, హైదరాబాద్ వెళ్లవలసిన దుస్థితి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడి ఇసుక, బొగ్గు మనకు ఏలాంటి ఉపయోగం లేకుండా పోతుందన్నారు. యువత నిరుద్యోగ సమస్యలు వెంటాడుతూ దూర ప్రాంతాలకు పోతున్నారన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన గత 30 ఏళ్ళుగా సాగుతున్నా ఇప్పటికి సరైన రహదారులు లేవన్నారు. మన నియోజక వర్గం అన్ని రంగాల్లో వెనుక బాటుకు ప్రధాన కారణం వలస నాయకులే అన్నారు. మన బాధలు మనం నెరవేర్చుకోవాలంటే స్థానికునికి పట్టం కట్టాలన్నారు. తాను కొలనూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా సుల్తానాబాద్ లో చదివి, ఇక్కడ ఉపాధ్యా యునిగా, ప్రధానోపాధ్యాయినిగా, మండల విద్యాధికారిగా పనిచేసిన అనుభవం ఉందని, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో పల్లెల వీరస్వామి, బంద్ సొసైటీ అధ్యక్షులు దొడ్డి బాపు, జంగ మహేందర్ రెడ్డి, కర్రె మహేందర్ రెడ్డి, యాలాద్రి సపోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార క్రాంతి డిపాజిట్ పథకాన్ని ఉపయోగించుకోవాలి

**– కెడిసిసి బ్యాంక్ జిఎం ఉషశ్రీ**

**మంథని** కెడిసిసి బ్యాంక్ ప్రవేశ పెట్టిన సహకార క్రాంతి డిపాజిట్ పథకాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కెడిసిసి బ్యాంక్ జిఎం ఉషశ్రీ కోరారు. బుధవారం కెడిసిసి బ్యాంక్ జిఎం ఉషశ్రీ, మేనేజర్ దుమ్మని లక్ష్మన్, డిఈ దీలిప్, బ్యాంక్ సిబ్బంది మంథని పట్టణం లోని పలు వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ డిపాజిట్లను సేకరించారు.

ఈ సందర్భంగా కెడిసిసి బ్యాంక్ జిఎం ఉషశ్రీ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో గత దశాబ్దపు అత్యుత్తమ సహకార బ్యాంక్ గా గుర్తింపు పొంది గత ఏడేళ్లుగా అవార్డులను అందుకుంటూ వంద సంవత్సరాలకు పైగా సేవలు అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్న బ్యాంకు సహకార బ్యాంకు అని అన్నారు. అన్ని వాణిజ్య బ్యాంకుల కంటే ఎక్కువగా వడ్డీ రేటు అందిస్తునీడటం తో కెడిసిసి బ్యాంక్ ప్రవేశ పెట్టిన సహకార క్రాంతి డిపాజిట్ పథకానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని, దీనిని అందరు ఉపయోగించుకోవాలని కోరారు. సహకార క్రాంతి డిపాజిట్ల పై 546 రోజులకు 7.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.0 శాతం వడ్డీ పొంది ఆర్థికంగా వృద్ధి చెందాలని ఆకానీక్షినీచారు.

## ఫిబ్రవరి 6 లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**పెద్దపల్లి :** ఫిబ్రవరి 6 లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్రటరీ, టిఎంఆర్ఈఐఎస్, హైదరాబాద్ ఆదేశాల ప్రకారం, 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందడం కొరకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవడానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని 3 మైనారిటీ పాఠశాలల్లో 5వ తరగతిలో రామగుండం మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, బీసీ- 10, ఎస్సీ-5, ఎస్టీ-3, ఓసీ-2 కలిపి మొత్తం 80 సీట్లకు, పెద్దపల్లి/మంథని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు 30 సీట్లు, బీసీ- 5, ఎస్సీ-2, ఎస్టీ-2, ఓసీ-1 కలిపి మొత్తం 40 సీట్లకు, వీటికి అదనంగా 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు అలాగే రామగుండం/మంథని మైనారిటీ బాలుర/బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి కోర్సులకు, పెద్దపల్లి మైనారిటీ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంఈసి, సిఈసి కోర్సులకు (ముస్లింలు, క్రిస్టియన్లు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్సిలు మాత్రమే) ధరఖాస్తు చేసుకోవచ్చని, ఎలాంటి ఫీజు లేకుండానే ఫిబ్రవరి 6 లోపు ఆన్ లైన్ లో లిలిలి.బిఎతీవతిబ.బివశ్రీజీనిణజీనిజీ. ఐనీల.తిని వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ అవసరం మేరకు , సెల్ నంబరు,నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ ? 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ ? 9603313883, రామగుండం బాలుర స్కూల్?7331170845, రామగుండం బాలుర కాలేజీ ? 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ -7995057944, మంథని గర్ల్స్ కాలేజీ- 7995057944 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తెలిపారు.

## కోటచంబగిరి గ్రామంలో జల్లీకట్టు నిర్వహణలో ఘర్షణ

**చిత్తూరు** గుడిపల్లి మండలం కోటచంబగిరి గ్రామంలో బుధవారం జల్లికట్టు నిర్వహించారు. జల్లికట్టును పార్టీలకుఅతీతంగా గ్రామస్థులందరూ కలిసి నిర్వహిస్తే, వైసీపీకి చెందిన కొంతమంది వైఎస్ఆర్ పార్టీకి సంబంధించిన బ్యానర్లను ఏర్పాటు చేశారు. బ్యానర్లను ఎందుకు ఏర్పాటు చేశారని పలువురు గ్రామస్తులు వైసీపీకి చెందిన వారిని అడిగారు.

కాగా జల్లికట్టును మేమే నిర్వహిస్తున్నామని వైసిపికి చెందిన పలువురు గ్రామస్థులతో వాగ్వాదానికి దిగారు. నగేష్, మరియు మురగ రాజ్ పై వాలంటీర్ సోకమ్మ భర్త సాము, వైసిపికి చెందిన సంజయ్, నవీన్, రాజేంద్ర లు రాళ్లతో దాడి చేశారు. ఈ ఘర్షణలో నగేష్, మురుగరాజుల తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. కావాలనే తమపై వైసీపీకి చెందినవారు దాడి చేశారని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని నగేష్ మరియు వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఏనుగు దాడిలో మహిళ మృతి

**చెన్నై** తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా కెలమంగళం సమీపంలోని బోధిసిపల్లిలో ఏనుగు దాడిలో మహిళ మృతి చెందింది.దాంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న తమిళనాడు అటవీ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని ఏనుగులను తరిమెందుకు ప్రయత్నిస్తున్నారు.

## కుప్పం నియోజకవర్గంలోకి ప్రవేశించిన హంద్రీనీవా నీరు

**చిత్తూరు** రామకుప్పం మండలానికి హంద్రీనీవా నీరు చేరడంతో వైసీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు. రెడ్డప్ప మాట్లాడుతూ, హంద్రీనీవా నీరు కుప్పం నియోజకవర్గ వైపు ఈరోజు దూసుకువస్తుందన్నారు. కుప్పం అభివృద్ధి వైస్సార్సీపీతోనే సాధ్యమన్నారు. గత సంవత్సరం సీఎం జగన్మోహన్ రెడ్డి కుప్పం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు హంద్రీనీవా నీటిని కుప్పం నియోజకవర్గానికి తీసుకొచ్చారని కొనియాడారు. నేడు కుప్పం చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో హంద్రీనీవాను విడుదల చేసి మేము ఎన్నికలకు పోతామని ఎంపీ రెడ్డప్ప తెలిపారు. గత 35 సంవత్సరాల ఎమ్మెల్యే చంద్రబాబు చేయని అభివృద్ధి మేము చేశామని అయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్, ఎంపీగా నన్ను గెలిపించాలని ప్రజలకు తెలిపారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండి కుప్పంకి సాగు మరియు త్రాగునీరు ఇవ్వలేకపోయినా చంద్రబాబునాయుడు ఓటు అడిగేకి అర్హత లేదని ఎద్దేవా చేశారు.

## రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి

**– జగన్ తుగ్లక్ పాలనను వైసీపీ నేతలే చీదరించుకుంటున్నారు**

**– అమరావతి జేఏసీ కన్వీనర్ కొలికిపూడి శ్రీనివాసరావు**

**రాయచోటీ** రాయలసీమ రైతులను మోసం చేసి, రాయలసీమలో ఉన్న తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను ఆటకెక్కించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహి అని అమరావతి జేఏసీ కన్వీనర్ కొలికిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం బాటవారిపల్లి సమీపంలో ఉన్న జిఎండి కన్వెన్షన్ అధినేత, మారుతి గుది ఫౌండేషన్ చైర్మన్ మారుతి ఇచ్చిన విందుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయనతోపాటు రాయచోటి మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రమేష్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, టీటీడీ మాజీ పాలక మండల సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు. తెలంగాణ హైకోర్టు సీజే అలోక్ అరదే, సినిమా యాక్టర్ శ్యామ్, తెలంగాణ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. రాత్రి తిరుమల వెళ్లి ఇవాళ విఐపీల విరామం సమయంలో ఆలయంలోకి వెళ్లి మ్రొక్కులు చెల్లించుకున్నారు.

## సిరిసిల్లలో కొనసాగుతున్న వస్త్ర పరిశ్రమ బంద్

**రాజన్న** సిరిసిల్ల లో వస్త్ర పరిశ్రమ బంద్ కొనసాగుతోంది. టెక్స్ టైల్స్ పార్క్ లో వస్త్ర పరిశ్రమ యాజమానుల సమ్మె 15 రోజులకు చేరింది. టెక్స్ టైల్ పార్కులో వస్త్రోత్పత్తి ప్రారంభిస్తామని యజమానులు అంటున్నారు. చర్చల అనంతరమే కార్మికులు పనిలోకి వెళ్ళాలనే ఆలోచనలో కార్మిక సంఘాల నాయకులు వున్నారు. సిరిసిల్ల పట్టణంలో మూడవ రోజు వస్త్ర పరిశ్రమ బంద్ కొనసాగింది.

## ఆలయంలో చోరీ

**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మంగళవారం రాత్రి సీతారాములవారి దేవస్థానంలో చోరీ జరిగింది.

దొంగలు దేవుళ్ల దొంగలను ఎత్తుకెళ్లారు. గరుడ వాహనం, ఆంజనేయస్వామి విగ్రహం, శేష వాహనం (గుర్రం), వాహనం యొక్క గొడుగు లు దొంగతనానికి గురయ్యాయి. , ఈ విగ్రహాలు సుమారుగా రెండు క్వింటాల బరువుతో చేసిన ఇత్తడి తయారు చేసినవి. మూడు నుండి నాలుగు లక్షల విలువ చేసే విగ్రహాలను రాత్రికి రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. కొన్ని సంవత్సరాల నుండి ఈ దేవస్థానంలో నాలుగు దఫాలుగా దొంగతనాలకు పాల్పడ్డారు.

## టీడీపీ, వైసీపీ,వర్గాలు మధ్య ఘర్షణ

**వినుకొండ** పెద్ద మసీదు సెంటర్ లో వైసిపి వర్గీయుల దాడిలో టిడిపి మాజీ చైర్మెన్ షమిం, టీడీపీ పట్టణ పార్టీ అధ్యకుడు అయుబ్ ఖాన్, అక్బేర్ బాషా,షఫీ, జిలానీ కు తీవ్ర గాయాలు అయ్యాయి. దాడి చేసిన వైసిపి వారికి పోలీసులు అనుకూలంగా వ్యవహరి స్తున్నారు అని బాధితులుఆరోపించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## అయోధ్య ప్రాణప్రతిష్ఠను నిషేధించాలని పిటిషన్

అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని మరికొన్ని నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ వాడుకుంటోందని పిటిషనర్ ఆరోపించారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను అర్థాంతరంగా నిర్వహిస్తోందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. అయితే ఇప్పటికే పలువురు అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అసంపూర్ణంగా ఉన్న ఆలయంలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన శంకరాచార్యులు ఈ కార్యక్రమానికి హాజరు కాబోమని నలుగురు శంకరాచార్యులు స్పష్టం చేశారు. దేశంలోని ప్రముఖ శంకరాచార్యులు అయిన ఉత్తరాఖండ్ జ్యోతిష్య పీఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి, పూరీ గోవర్ధన్ పీఠం శంకరాచార్య స్వామి నిశ్చలానంద సరస్వతి, శృంగేరి పీఠాధిపతి స్వామి భారతి కృష్ణాజీ, ద్వారకా పీఠాధిపతి స్వామి సదానంద్ మహారాజ్ ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ సహా ఇండియా కూటమిలోని పలు పార్టీలు ఇప్పటికే ఈ అయోధ్య ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన ఆహ్వానాలు తిరస్కరించాయి. అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బీజేపీ, నరేంద్ర మోదీ తమ వ్యక్తిగత కార్యక్రమంగా భావిస్తున్నాయని ఆరోపించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఉద్దేశంతోనే హడావుడిగా నిర్మాణంలో ఉన్న అయోధ్య రామాలయాన్ని ప్రారంభిస్తున్నారని విమర్శలు గుప్పించాయి.

## తెలంగాణ రాజకీయాల్లో మైండ్ గేమ్ పాలిటిక్స్

ఈ ప్రమాదాన్ని గ్రహించిన రేవంత్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీని తెలంగాణానుంచి పోటీ చేయించేందుకు పావులు కదుపుతున్నారు. దీనికి సోనియా కూడా సూత్రప్రాయంగా అంగీకరించినట్టు కనబడుతోంది. అదే జరిగితే కాంగ్రెస్ కు ప్లస్ పాయింటేనని చెప్పవచ్చు. క్యాడర్ లోనూ, పార్టీ నాయకుల్లోనూ నూతనోత్సాహం వస్తుంది.

### బీజేపీ గట్టి ప్రయత్నాలు

బీజేపీ కూడా తెలంగాణాలో లోక్ సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ను తప్పించి ఘోర తప్పిదం చేసిన బీజేపీ, లోక్ సభ ఎన్నికల్లో స్వయంకృతాపరాధాలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్త పడుతోంది. గత లోక్ సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ, ఈసారి మల్కాజ్ గిరి, జహీరాబాద్ స్థానాలపైనా దృష్టి పెట్టింది. రానున్న లోక్ సభ ఎన్నికలకోసం రాజస్థాన్ కు చెందిన సీనియర్ నేత చంద్రశేఖర్ ను తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం వెనుక చంద్రశేఖర్ కృషి ఎంతో ఉంది.

### మైండ్ గేమ్‌లో భాగంగా కూల్చివేత హెచ్చరికలు

ఈ నేపథ్యంలో లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మూడు ప్రధాన పార్టీలు మైండ్ గేమ్ కు తెరతీశాయి. ప్రత్యర్థుల ఓటు బ్యాంకును కొల్లగొట్టడమే ధ్యేయంగా ఒకదానిని మించి మరొకటి మైండ్ గేమ్ ఆడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో కొందరు ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారనీ, ఏ క్షణాన్నయినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ కూలుస్తారని సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై విరుచుకుపడటం ద్వారా బీఆర్ఎస్ తమకు ధర్మ చుట్టం కాదని స్పష్టం చేయడమే బండి సంజయ్ లక్ష్యం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నిరాశ చెందిన పార్టీ కేడర్ ను కూడగట్టి, లోక్ సభ ఎన్నికల్లో గెలిచే ఉద్దేశంతో బీఆర్ఎస్ మైండ్ గేమ్ కు తెరతీసింది. సీనియర్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు ఇందులో భాగమే. 'పార్టీ కార్యకర్తలు ఏదానికి ఓపికపడితే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. సింహం రెండడుగులు వెనక్కి వేసిందంటే అందుకు కారణం, లక్ష్యంపై లంఘించడానికే. కేసీఆర్ కూడా అలాగే తిరిగివస్తారు' అంటూ పార్టీ కేడర్ ను ఉత్సాహపరిచే ప్రయత్నం చేశారు. పైగా ఆయన కొన్ని లెక్కలు కూడా చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఉన్న 39 సీట్లకు, ఎంఐఎం ఏడు సీట్లు, బిజేపి 8 సీట్లు కలిపితే మొత్తం 54. మరికొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాగేస్తే, ప్రభుత్వం ఏర్పాటు చేయడం కష్టమేమీ కాదు' అన్నారాయన. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీని గద్దె దించితే, అప్రతిష్ఠ మూటగట్టుకోవాల్సి ఉంటుందన్న విషయం ఆయనకు తెలియనిది కాదు.

### లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ముప్పేట దాడి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులైనా కాకముందే కేటీఆర్, హరీశ్ కూడా ఆరోపణలు సంధించడం మొదలుపెట్టారు. నిజానికి, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కాస్త సమయం ఇవ్వాలనేది వారికి తెలియని విషయం కాదు. కానీ, లోక్ సభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో చేతులు కట్టుకుని కూర్చుంటే, కేడర్ మరింత నిరుత్సాహ పడుతుందనేది వారి ఆలోచన. అందుకనే రుణమాఫీ, ఐదు హామీల అమలు వంటి అంశాలపై అధికార పార్టీపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ కూడా వెలువడకముందే, పార్టీలు ఇంత దూకుడుగా ఉన్నాయి. ఎన్నికలవేడి రాజుకున్నాక, ఈ మైండ్ గేమ్ మరింత తీవ్రతరం అవుతుంది. ఎవరు పైచేయి సాధిస్తే వారికి మెరుగైన ఫలితాలు రావొచ్చు.

## బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలంటే.?

కేటీఆర్. అధికార కాంగ్రెస్ పై చిన్న అవకాశం దొరికినా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఇక తాజాగానూ వచ్చే లోక సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కే ఎందుకు ఓటు వెయ్యాలి అన్న అంశాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వివరించి చెప్పారు. పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా కోరారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ కేసీఆర్ టీమ్ కు ఎందుకు ఓటు వేయాలి? అన్నది చెప్పిన ఆయన తెలంగాణ గళం బిగ్గరగా మరియు స్పష్టంగా పార్లమెంట్ లో వినిపిస్తుందని నిర్ధారించుకోవడానికి వెయ్యాలన్నారు. 16వ మరియు 17వ లోక్‌సభ గణాంకాలను ఒక్కసారి పరిశీలిస్తే బీఆర్ఎస్ తమ గళాన్ని పార్లమెంట్ లో ఎంత బలంగా వినిపించిందో అర్థమవుతుందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు తెలంగాణ హక్కులు మరియు ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మరియు డిమాండ్ చేయడం మిగతా పార్టీల కంటే బలంగా చేశారని పేర్కొన్నారు.16, 17 లోక్ సభల్లో బీఆర్ఎస్ ఎంపీలు మొత్తం 4754 ప్రశ్నలు అడిగితే, కాంగ్రెస్ 1271, బీజేపీ 190 ప్రశ్నలు మాత్రమే అడిగారని చెప్పారు. 2014లో రాష్ట్రం సాధించినప్పుడు తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక టీఆర్ఎస్ అని పేర్కొన్న కేటీఆర్ 2024లో కూడా తెలంగాణకున్న ఏకైక గొంతుక మన పార్టీ మాత్రమే అన్నారు. నాడు నేడు ఏనాడైనా తెలంగాణ గళం తెలంగాణ బలం తెలంగాణ దళం మనమే అని పేర్కొన్నారు కేటీఆర్.

## తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటాసెంటర్

వెబ్ వెర్క్స్ డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటెన్ అనుబంధ సంస్థ వెబ్ వెర్క్స్. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐరన్ మౌంటేన్ సీఈవో విలియం మీనీ, వెబ్ వెర్క్స్ సీఈవో నిఖిల్ రాఠీతో సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రూ.5200 పెట్టుబడులకు వెబ్ వెర్క్స్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ కంపెనీ హైదరాబాద్‌లో 10 మెగావాట్ల నెట్ వర్కింగ్-హెవీ డేటా సెంటర్‌లో రూ.1,200 కోట్లు పెట్టుబడి పెట్టింది. అదనంగా 4,000 కోట్లకు పైగా పెట్టుబడులతో కొన్నేళ్లలో గ్రీన్ ఫీల్డ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ విస్తరించేందుకు దావోస్ లో ఒప్పందం చేసుకుంది.

### వెబ్ వెర్క్స్ నిర్ణయాన్ని స్వాగతించిన రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. డేటా సెంటర్ల ద్వారా ఐటీ రంగం అత్యున్నతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలోనే డేటా సెంటర్ల ఏర్పాటుకు తెలంగాణ అసలైన గమ్యస్థానంగా నిలుస్తుందన్నారు. ఇన్వెస్టర్లు అవసరమైన విద్యుత్తును కూడా పునరుత్పాదక వనరుల ద్వారా సమకూర్చుకుంటున్నారని తెలిపారు. తమ కొత్త ప్రభుత్వం అనుసరించే వ్యాపార అనుకూల విధానాలు, తాము ఎంచుకున్న ఫ్రెండ్లీ పాలసీపై వాళ్లకున్న నమ్మకాన్ని చాటి చెపుతోందన్నారు. దేశంలో తమ డేటా సెంటర్ కార్యకలాపాలను విస్తరించడంపై ఐరన్ మౌంటైన్ ఆనందం వ్యక్తం చేసింది. 'తెలంగాణ రాష్ట్రానికి స్పష్టమైన ప్రాధాన్యతలున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మా డేటా సెంటర్‌లలో 100% పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నాము.

దీనిని భారతదేశంలో విస్తరించాలని చూస్తున్నాం. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం డేటా సెంటర్లు మరియు పునరుత్పాదక ఇంధనం రెండింటికి మద్దతు అందించటం ద్వారా పెట్టుబడులను ఆకర్షణీయంగా మార్చిందని' విలియం మీనీ అన్నారు. తెలంగాణలో అదానీ గ్రూప్ రూ.12,400 కోట్ల భారీ పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంది. గోడి ఇండియా రూ.8000 కోట్ల పెట్టుబడికి ఒప్పందం చేసుకోగా, తొలి దశలో 6 వేల మందికి ఉద్యోగం లభించనుంది. తెలంగాణలో జేఎస్డబ్ల్యూ రూ.9 వేల కోట్ల పెట్టుబడికి నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రతినిధులతో అందుకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంది.

## ఇంజినీరింగ్ కాలేజీల్లో సగానికి తగ్గిన 'క్యాంపస్' రిక్రూట్‌మెంట్లు

ఇంజినీరింగ్ కాలేజీల్లో విద్యార్థులకు చివరి సంవత్సరం తొలి సెమిస్టర్ ప్రారంభం కాగానే ఏటా ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తుంటారు. ఏటా జులై నెలాఖరులో లేదా ఆగస్టులో ప్రాంగణ నియామకాలు మొదలవుతాయి. - ఏటా ప్రముఖ కళాశాలల్లో 80-90 శాతం నియామకాలు డిసెంబరు నాటికి పూర్తవుతుంటాయి. కేవలం 10-20 శాతం విద్యార్థులే మిగులుతుంటారు. రెండో విడతలో జనవరి నుంచి మే వరకు కొన్ని కంపెనీలు వస్తుంటాయి. మిగిలిన కొంతమంది వాటికి ఎంపికవుతుంటారు.- ఈసారి టాప్ కళాశాలల్లో డిసెంబరు నాటికి 50-55 శాతం మంది కూడా ఎంపిక కాలేదని ఆ కళాశాలల ప్రాంగణ నియామకాల అధికారులు చెబుతున్నారు. మిగిలిన పలు కళాశాలల్లో 20-30 శాతంలోపే ప్లేస్‌మెంట్లు దక్కాయి.

### ఈ సంస్థలదే సింహభాగం..

ఐటీరంగంలో ఏటా దేశవ్యాప్తంగా దాదాపు 2 లక్షల నియామకాలు జరుగుతుంటాయి. ఇందులో టీసీఎస్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్, విప్రో, డెలాయిట్, యాక్సెంచర్, క్యాప్‌జెమినీ లాంటి దిగ్గజ సంస్థలే దాదాపు 1.70 లక్షల మందిని నియమించుకుంటాయి. మిగిలిన వారిని కొత్త సాఫ్ట్‌వేర్లను రూపొందించే మైక్రోసాఫ్ట్, గూగుల్, ఒరాకిల్, సర్వీస్ నౌ, ఐబీఎం లాంటి కంపెనీలు తీసుకుంటాయి. ఈసారి సర్వీస్ కంపెనీలు నియామకాలకు ముందుకు రాకపోవడంతో ప్లేస్‌మెంట్ల సంఖ్య భారీగా పడిపోయింది.

### టాప్ కాలేజీల్లో ఇది పరిస్థితి..

ఇక రాష్ట్రంలోని ప్రధాన యూనివర్సిటీలు అయిన ఓయూ ఇంజినీరింగ్ కళాశాల, జేఎన్‌టీయూహెచ్‌లోనూ ఈ సారి నియామకాలు మందకొడిగానే సాగుతున్నాయి. ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలో డిసెంబరు నాటికి 70-80 శాతం ప్రాంగణ నియామకాలు పూర్తయ్యేవి, కాని ఈసారి 55 శాతం మందే ఎంపికయ్యారు. మరోవైపు జేఎన్‌టీయూహెచ్‌లో ఈసారి 536 మంది విద్యార్థులకుగాను డిసెంబరు నాటికి 216 మంది, ఇప్పటివరకు 285 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో ఏటా డిసెంబరు నాటికే 95 శాతం ప్రాంగణ నియామకాలు పూర్తవుతాయి, కాని ఈసారి 60 శాతం వరకే అయ్యాయి. వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో యాక్సెంచర్ సంస్థ 300 మందిని ఎంపిక చేసుకుంది. కళాశాలలో టీసీఎస్ సంస్థ నియామకాల కోసం ఇటీవల ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించింది. ఇందుకు సంబంధించిన ఫలితాలు రావాల్సి ఉంది. వచ్చే మే నాటికి కాగ్నిజెంట్, టీసీఎస్ కంపెనీల వల్ల 80 శాతం మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. గత విద్యాసంవత్సరంలో డిసెంబరు (2022) నాటికి 70 శాతం నియామకాలు పూర్తయ్యాయని, ఈసారి 20 శాతం మాత్రమే అయ్యాయని స్టాన్లీ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఆర్.ప్రవీణ్ తెలిపారు. ఇంకా కాగ్నిజెంట్, క్యాప్ జెమినీ, హెచ్‌సీఎల్ లాంటివి రావాల్సి ఉందని, ఈసారి ఎంపికల సంఖ్య తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు.

## రేవంత్ రెడ్డికి ఎంపీ బండి సంజయ్ బహిరంగ లేఖ

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) బీజేపీ ఎంపీ బండి సంజయ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ లోని దావోస్ లో పర్యటిస్తున్నారని తెలిసిందే. అయితే సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

### బండి సంజయ్ రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలివే

'సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ రంగంపై ఆధారపడ్డ 20 వేల మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో మొత్తం 33 వేల మరమగ్గాలుండగా, ఇందులో 28 వేల మగ్గాలపై పాలిస్టర్ వస్త్రాలు, 5 వేల మగ్గాలపై కాటన్ వస్త్రాలు తయారవుతున్నాయి. ఉత్పత్తి వ్యయం పెరగడం, పాలిస్టర్ బట్టకు గిట్టుబాటు ధర, సరైన మార్కెట్ లేకపోవడంతో సిరిసిల్లలో సాంచాలను బంద్ పెట్టారు. దీనికి ప్రధాన కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే, గత ఏడేళ్లుగా ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధార పడి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మనుగడ సాగిస్తోంది. వస్త్రోత్పత్తిదారులు సొంతంగా వస్త్ర వ్యాపారం చేయడం లేదు. ప్రధానంగా బతుకమ్మ చీరలకు సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు రూ.220 కోట్లను బకాయి పెట్టింది. ఈ బకాయిలు రాకపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ బకాయిలను చెల్లిస్తామని అప్పటి మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పలుమార్లు హామీ ఇచ్చినా చెల్లించలేదు. చివరకు ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి బకాయిలు చెల్లించలేదు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మీరు ఈ మొత్తం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతున్నా. అట్లాగే ప్రభుత్వ ఆర్డర్లతో సిరిసిల్ల కార్మికులు ఉపాధి పొందుతున్న క్రమంలో మీరు ప్రత్యేక చొరవ తీసుకొని భారీగా ప్రభుత్వ ఆర్డర్లను ఇచ్చి సిరిసిల్ల కార్మికులను ఆదుకోవాలని' కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

### కేసీఆర్ "వర్కర్ టు ఓనర్" పథకం

సిరిసిల్లలో నేత కార్మికులను ఓనర్లుగా మార్చేందుకు 2017 అక్టోబర్ 11న అప్పటి సీఎం కేసీఆర్ "వర్కర్ టు ఓనర్" పథకం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తొలి విడతలో ఈ కార్యక్రమానికి రూ.220 కోట్లను కేటాయిస్తున్నామని, 1104 మంది కార్మికులను మొదటి దశలో ఓనర్లుగా మారుస్తామని ప్రకటించారని బండి సంజయ్ తెలిపారు. కానీ ఇంతవరకు ఇవి అమలు కాలేదని మీరు కార్మికుల సంక్షేమం కోసం తక్షణమే ఆ నిధులు కేటాయించి నేత వర్కర్లను ఓనర్లుగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డిని కోరారు.సిరిసిల్లలో మరమగ్గాలను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరమగ్గాల ఆధునీకరణకు అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అట్లాగే సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రతిపాదనలు పంపితే దీన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని బండి సంజయ్ తన లేఖలో పేర్కొన్నారు.

## రెండు కుటుంబాల గుప్పిట్లో నాలుగు పార్టీలు

రోజుల్లో నే ఏపీ అధ్యక్షురాలు అయిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ కి ఊపిరి పోయ్యాలన్నా గత వైభవం దిశగా పార్టీ నీ నడపాలన్నా అది షర్మిల వల్లే సాధ్యం అని కాంగ్రెస్ హై కమాండ్ నమ్ముతోంది.

దానికి తోడు వైఎస్సార్ పై అభిమానం ఉండి.. జగన్ తో ఇమడ లేక పోతున్న వైసీపీ నాయకులకు పార్టీ నుండి బయటకు రావడానికి ఒక మార్గం గా షర్మిల కనిపిస్తున్నారు . దానితో మరో ఆలోచన కు తావు లేకుండా ఆమెకే పీసీసీ పగ్గాలు కట్టబెట్టారు హై కమాండ్ పెద్దలు. పైగా బలమైన రెడ్డి సామాజిక వర్గం ఆమెకు అదనపు బలం. ఆ వర్గం కాంగ్రెస్ ముందు నుండీ అండగా ఉంటూ వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న షర్మిల తన కుమారుడి ఎంగేజ్మెంట్ అనంతరం ఏపీ లో అడుగుపెట్ట బోతున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున వలసలు ఉంటాయని ఆమె వర్గం అంచనా వేస్తోంది.

### టీడీపీ - చంద్రన్న వ్యూహాల పైనే ఆశలు

పార్టీ పని అయిపోయింది అనుకున్న ప్రతీ సారీ టీడీపీ తిరిగి నిలదొక్కుకుంది అంటే అది నమ్మకమైన పసుపు సైనికులు,చంద్రబాబు రాజకీయ వ్యూహాల వల్లే అంటారు ఎనలిస్ట్ లు. 70ఏళ్ల పైబడ్డ వయస్సులో ఇప్పటికీ ఆయన పైనే తెలుగు తమ్ముళ్లు నమ్మకాలు పెట్టుకున్నారు. స్కిల్ స్కాం లో రిమాండ్ కు వెళ్లి వచ్చిన చంద్రబాబు ప్రజల్లో వచ్చిన సానుభూతి నీ ఓట్ల రూపంలో మార్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. కుమారుడు లోకేష్ ఒక ప్రక్క అండగా ఉండగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోవైపు నమ్మకమైన తోడుగా ఉన్నారు.

### బీజేపీ - ఎన్టీఆర్ కుమార్తె సామర్థ్యాలే శ్రీ రామ రక్ష

ఏపీలో ఎలాగైనా సొంతంగా బలపడాలన్న బీజేపీ ఆశలు ఎప్పుడూ దెబ్బ తింటూనే ఉన్నాయి . ఏరి కోరి తెచ్చుకున్న నాయకులు పార్టీ బలోపేతానికి ఏమాత్రం ఉపయోగ పడకపోవడంతో పురంధ్రీశ్వరి నే పార్టీ అధ్యక్షురాలు చేశారు కమలం పార్టీ పెద్దలు. దానికి తగ్గట్టు గానే రాష్ట్రం మొత్తం తిరుగుతూ బీజేపీనీ క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు ఆమె. ఎన్టీఆర్ వారసత్వం తో పాటు స్వతహాగా అబ్బిన ప్రతిభా పాటవాలు ఆమె సొంతం. స్వయానా చంద్రబాబుకు వరసకు వదిన అయిన పురం ధ్రీశ్వరి ఒకవేళ బీజేపీ టీడీపీ జనసేన ల మధ్య ఎన్నికల పొత్తు ఏర్పడితే కీలకపాత్ర పోషించబోతున్నారు .

### నాలుగు పార్టీలు..రెండు కుటుంబాల చేతుల్లోనే

ఏపీలో జనసేన కూడా కీలకంగా మారినా ఆల్రెడీ టీడీపీ తో పొత్తులోన్ ఉంది కాబట్టి ప్రత్యేకించి చెప్పడం లేదు. కానీ మిగిలిన నాలుగు పార్టీలు..అందులో రెండు నేషనల్ రెండు ప్రాంతీయ పార్టీల అధ్యక్ష పదవులు రెండు కుటుంబాల చేతుల్లోనే ఉండడం 2024 ఏపీ ఎన్నికల్లో ఒక విశేషం గా చెప్పుకోవచ్చు .

## కాంగ్రెస్‌కు షాకిచ్చిన తెలంగాణ గవర్నర్

అనుకుంటున్న కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలినట్లయింది. దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గత జూలైలో బీఆర్ఎస్ మంత్రిమండలి తీర్మానం చేసింది. ఈ నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై పది రోజుల కిందట విచారణ జరిగింది. హైకోర్టులో శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ, ఆర్టికల్ 171 ప్రకారం క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీలు లేదని హైకోర్టు దృష్టికి తెచ్చారు. అయితే ఆర్టికల్ 361 ప్రకారం పిటిషనర్ల పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరుపు కౌన్సిల్ కోర్టుకు తెలిపారు. ఇరువాదనలు విన్న న్యాయమూర్తి పిటిషన్ అర్హతపై వాదనలు వింటామంటూ తదుపరి విచారణ జనవరి 24కు హైకోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణ 24వ తేదీన జరగనుంది.తెలంగాణ మంత్రి మండలి కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ పేర్లను సిఫార్సు చేసింది. అయితే వారిని నామినేట్ చేసేందుకు గవర్నర్ అంగీకరించకుండా వాటిని తిరస్కరించారు..వీరిద్దరి పేర్లను తిరస్కరించడానికి గల కారణాలను కూడా ఆమె చెప్పారు. దాసోజు, కుర్రాలు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే వారు ఎలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లుగా వెల్లడి కాలేదన్నారు. నామినేటేడ్ పోస్ట్ లకు నిర్ధారించిన అయిదు రంగాలలోనూ ఈ ఇద్దరు అభ్యర్థులులేరని గవర్నర్ పేర్కొన్నారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నవారిని సిఫార్సు చేయాలని సూచించారు. అటువంటివారి పేర్లను పంపితే ఆమోదిస్తానని తమిళి సై తెలిపారు. అయితే ఆ తర్వాత మరో ఇద్దరి పేర్లను కేసీఆర్ రాజ్ భవన్‌కు పంపలేదు. ఈ లోపు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు గవర్నర్ స్థానాలు ఖాళీగా ఉన్నందున కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను సిఫారసు చేయాలని అనుకున్నారు. కానీ కోర్టులో కేసు తేలే వరకూ ఏ సిఫార్సులు అంగీకరించేది లేదని గవర్నర్ ముందుగానే చెప్పడంతో ఆ రెండు స్థానాల భర్తీ ఇప్పుడల్లా ఉండదని తేలిపోయింది.

## విశాఖలో మిలాన్ 2024పై రివ్యూ

సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా మిలాన్ - 2024 ఇన్‌ఛార్జి, నేవల్ కమోడో సిరజ్ అజాద్ 12వ ఎడిషన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19 నుంచి 23వ తేదీ వరకు హార్బర్ ఫేజ్, 24 నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్ మిలాన్ -2024 కార్యక్రమాలు జరుగుతాయని, దీనికి దేశ విదేశాల నుంచి అతిథులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. 50 విదేశీ నౌకలు, 40 వరకు యుద్ధ నౌకలు, సబ్ మెరైన్లు మిలాన్ వేడుకల్లో భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో దేశ, విదేశాల నుంచి వచ్చే నౌకలు విశాఖపట్టణం పోర్టు, నేవల్ డాక్ యార్డుకు చేరుకుంటాయని చెప్పారు. 19వ తేదీన విదేశీ ప్రముఖులు నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. 21వ తేదీ నుంచి ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని దానిలో భాగంగా 21వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి విచ్చేస్తున్నారని వెల్లడించారు. నేవల్ ఆడిటోరియం సముద్రికలో 21న హార్బర్ ఫేజ్ వేడుకలు ప్రారంభమవుతాయని సిరజ్ అజాద్ వివరించారు. అలాగే కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేతుల మీదుగా నేవల్ బేస్ లో అదే రోజు సాయంత్రం మిలాన్ విలేజ్ ప్రారంభోత్సవం కూడా ఉంటుందన్నారు. 22వ తేదీన ఉప రాష్ట్రపతి విచ్చేస్తున్నారని నేవల్ ఆడిటోరియం సముద్రికలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. అదే రోజు సాయంత్రం బీచ్ వేదికగా జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేసి వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ.. విశాఖపట్నం వేదికగా ఫిబ్రవరి 19 నుంచి 23వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హార్బర్ ఫేజ్ (ఆర్.కె. బీచ్ ప్రాంతంలో జరిగే) మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వీవీఐపీ, వీఐపీ రక్షణ ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు చెప్పారు. ప్రజలు వీక్షించేందుకు అనువుగా బీచ్ ఏరియాలో బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి, బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏర్పాట్లలో భాగంగా ముందుగా ఆయా విభాగాల అధికారులు వేడుకలు జరిగే ప్రాంతాల్లో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు, ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఏపీఐఐసీ, ఏయూ గ్రౌండ్స్‌లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుందరీకరణ పనులు చేపట్టాలని, విశ్వప్రియ ఫంక్షన్ హాలు, విశాఖ మ్యూజియంలో కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా రోజుల్లో సముద్రంలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండా మత్స్యకారులకు ముందుగానే సమాచారం అందించి అప్రమత్తం చేయాలని మత్స్యశాఖ జేడీకి సూచించారు. డ్రోన్లు, గాలిపటాలు ఎగురవేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు రానున్న నేపథ్యంలో ఎలాంటి లోపం జరగకుండా అన్ని విభాగాల అధికారులు, నేవీ అధికారులు సమన్వయం వహించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని, వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

బీచ్ రోడ్లో శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అతిథులను ఆకర్షించేలా నిర్వహించాలన్నారు. అతిథులకు నగరంలో పలు పర్యాటక ప్రాంతాలను చూపించాలని, సంబంధిత ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. సమావేశంలో కమోడో రాజ్ నీష్ శర్మ, పలువురు నేవీ కమాండర్లు, లెఫ్టినెంట్ కమాండర్లు, డీసీపీ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, డీఎఫ్ వో, వీఎంఆర్డీఏ సెక్రటరీ, జీవీఎంసీ ఈఈ, మత్స్యశాఖ జేడీ, సమాచార పౌర సంబంధాల శాఖ జేడీలతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి అభ్యర్థిగా సచిన్‌ను ప్రకటించాలి

**హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస సచిన్ నేతను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎస్సీ యువశక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ నిట్టూరి రవి మాదిగ ఓయూలో ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా రవి మాదిగ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు ఆదర్శంగా సచిన్ నేత నిలుస్తున్నారు. కరోనా మహమ్మారితో దేశం అతలాకుతలమవుతుంటే కరోనాను లెక్కచేయకుండా నిరుపేద ప్రజలకు తన వంతుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కొంతమంది యువత చెడు అలవాట్లకు బానిసలు అవుతూ చెడు మార్గంలో వెళ్తుంటే వారిని సచిన్ తన మాటలతో మార్చి మంచి మార్గంలో కి తీసుకువచ్చి ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాంటి ప్రజానేతకు పెద్దపెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సచిన్ నేత కు అవకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తారని రవి మాదిగ ధీమా వ్యక్తం చేశారు.

## జ్యూట్ బ్యాగులో వాడకాన్ని ప్రోత్సహించాలి

**- మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్**

**- పద్మావతి స్లమ్ సమాఖ్య సభ్యులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ**



**కోరుట్ల** పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించి జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ అన్నారు..బుధవారం పట్టణం లోని 33 వార్డు లో పద్మావతి సమాఖ్య లోని 26 సంఘాల మహిళ సభ్యులకు మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్‌జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల రాబోయే కాలంలో మానవ మనుగడకే ప్రమాదం అని తెలిపారు.ప్లాస్టిక్ వాడడం వల్ల ప్రజలకు క్యాన్సర్ వివిధ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని అందుకే ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటి గా చేయడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.ఆనంతరం33 వ వార్డు కౌన్సిలర్ రుద్ర సుజాత మాట్లాడుతూ ప్రతి మహిళ ప్లాస్టిక్ వాడకుండ ఉండాలని సూచించారు.. మహిళలు ప్లాస్టిక్ వాడడం వల్ల అనారోగ్యాలకు గురి కావడమే కాకుండా చిన్న పిల్లల ఆరోగ్యానికి హానికరమని ఆమె అన్నారు.ఆనంతరం మెప్మా సీవో శివ మాట్లాడుతూమెప్మా లోని మహిళ సంఘాలు ప్లాస్టిక్ వాడకుండా మిగతా వారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ప్రతి ఉదయాన్నే మన ఇంట్లో వాళ్ళు బజార్ నుండి ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు తీసుక రావడం వల్ల ప్లాస్టిక్ లో ఉండే విష పదార్థాల వల్ల మనకు మన పిల్లలకు హానికరంగా తయారు అవుతాయని అందుకే ప్లాస్టిక్ ను సమూలంగా నాశనం చేయడానికి ప్రతి మహిళ, ప్రతి మహిళా సంఘ సభ్యులు కంకణం కట్టుకోవాలని పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ టీఎంసీ సంధ్య,సీవో శివ, ఆర్పీ రజనీ, మహిళ అధ్యక్షురాలు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# హనుమాన్‌ను మెచ్చుకున్న బాలయ్య







ప్రశాంత్ వర్మ ఏ ముహూర్తానా పట్టుబట్టి హనుమాన్ చిత్రాన్ని జనవరి 12న విడుదల చేశాడో గానీ సినిమా విడుదలైన మరుక్షణం నుంచి ప్రపంచవ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకెళుతూ మరోసారి తెలుగోడి సత్తాను వెలుగెత్తి చాటేలా చేస్తుంది. తాజాగా నటుడు బాలకృష్ణ చిత్రాన్ని వీక్షించి అభినందించారు. అద్భుతంగా ఉందంటూ చిత్రబృందాన్ని ఆకాశానికి ఎత్తారు. సినిమాను చూసిన వారు ఆకాశానికెత్తెస్తూ.. నటుల యాక్టింగ్‌కు, దర్శకుని ప్రతిభకు చేతులెత్తి నమస్కరి స్తున్నారు. ఈ చిత్రాన్ని చూసి బాలీవుడ్ నేర్చుకోవాల్సింది చాలా ఉందంటున్నారు. టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా నటించిన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ హనుమాన్ తొలి తెలుగు సూపర్ హీరో సిరీస్‌గా ప్రశాంత్‌వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన హనుమాన్ నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. కాగా హనుమాన్ స్పెషల్ స్క్రీనింగ్‌కు బాలకృష్ణ హాజరయ్యారు. అద్భుతమైన సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ వర్మపై ప్రశంసలు కురిపించాడు బాలకృష్ణ. ఈ సందర్భంగా బాలకృష్ణ, ప్రశాంత్ వర్మ, నిర్మాత నిరంజన్ రెడ్డి దిగిన ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. గౌరా హరి-అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా అందించిన మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. హాలీవుడ్ స్థాయిలో డిజైన్ చేసిన విజువల్స్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయి. టాలీవుడ్ తో పాటుగా బాలీవుడ్ లో, ఓవర్సీస్ లలో బాహుబలి, బీట్ చేస్తూ రికార్డు కలెక్షన్లు కొల్లగొట్టి ట్రేడ్ పండితులను సైతం ఆశ్చర్య పరుస్తుంది. రిలీజైన నాలుగు రోజుల్లో 100 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి ఔరా అనిపించింది. తాజాగా ఈ సినిమాను కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, రిషబ్ షెట్టి, ధనుంజయ.. తమిళ ఇండస్ట్రీ నుంచి రాధిక, శరత్ కుమార్.. బాలీవుడ్ నుంచి మాధవన్, వివేక్ అగ్నిహోత్రి.. మళయాళ పరిశ్రమ నుంచి ఉన్ని ముకుందన్.. టాలీవుడ్ నుంచి బాలకృష్ణ, రవితేజ, రామ్ పోతినేని, మంచు విష్ణు, నారా రోహిత్, గోపీచంద్,ఆర్జీవీ, సాయిధరమ్ తేజ్, నాని, వరుణ్ తేజ్, రాఘవేంద్రరావు వంటి హీరోలు, దర్శకులు చిత్రయూనిట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. బాలకృష్ణ ప్రత్యేకంగా షో వేయించుకుని మరి సినిమా తిలకించి ప్రశాంత్ వర్మను పొగడ్తల్లో ముంచెత్తారు. ఇక విదేశాల్లో సైతం ఈ సినిమా రికార్డు కలెక్షన్లను రాబడుతున్నది. ఉత్తర అమెరికాలో 3 మిలియన్ల డాలర్ల వసూళ్లను దాటింది.

అక్కడ మొదటి వారాంతంలో ఆర్ఆర్ఆర్, బాహుబలి, సలార్ రికార్డులను దాటేయడం విశేషం. అమెరికాలో లాంగ్‌రన్‌లో ఈ చిత్రం 5 మిలియన్ డాలర్ల వసూళ్లను దాటొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం అనూహ్య వసూళ్లతో సంక్రాంతి విజేతగా నిలిచిందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతీయ తొలి ఒరిజినల్ సూపర్ హీరో ఫిల్మ్‌గా 'హనుమాన్'కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. రాబోవు రోజుల్లో ఈ సినిమాకు మరిన్ని థియేటర్లు అందుబాటులోకి రానున్నాయని వీ ా రో ల ం

# కలెక్షన్లలో నాసామిరంగా దూకుడు




కింగ్ నాగార్జున హీరోగా కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వంలో తెరకెక్కి.. ఈ సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన 'నా సామిరంగ' చిత్రం విడుదలైన మూడు రోజుల్లోనే కలెక్షన్లు పండిస్తోంది. బ్రేకీవెన్‌కి దగ్గరగా వచ్చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాసా చిట్టూరి ఈ సినిమాని నిర్మించారు. నాగార్జునకు జోడిగా ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, మిర్నా మీనన్, రుక్సర్ థిల్లాన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా.. విడుదలైన అన్ని చోట్ల పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకుని.. విడుదలైన లిమిటెడ్ థియేటర్లలోనే భారీ కలెక్షన్స్ రాబడుతూ.. సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళుతోంది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం బ్రేకీవెన్ కి దగ్గరగా వచ్చినట్లుగా తెలుపుతూ.. మూడు రోజులకు ఎంత కలెక్ట్ చేసిందో అధికారికంగా ఓ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ ప్రకారం మూడో రోజు కూడా కిష్టయ్య కుమ్మేశాడు అనేలా కలెక్షన్స్ రాబట్టాడు. మొదటి రోజు 'నా సామిరంగ' సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 8.6 కోట్ల కలెక్షన్స్ రాబడితే.. రెండు రోజు రూ. 9.2 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను రాబట్టి మొత్తంగా రెండు రోజులకు కలిపి రూ. 17.8 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ని రాబట్టినట్లుగా మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇక మూడో రోజు ఈ సినిమా రూ. 7.0 కోట్ల కలెక్షన్స్‌ను రాబట్టింది. మూడు రోజులకుగానూ ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ. 24.8 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ని రాబట్టినట్లుగా.. విడుదల చేసిన పోస్టర్‌లో మేకర్స్ తెలియజేశారు. 'నా సామిరంగ'కు లిమిటెడ్ థియేటర్లే లభించడంతో ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా తక్కువగానే జరిగింది. ఈ మూవీ రూ. 19 ప్లస్ కోట్ల షేర్ కలెక్షన్స్‌ని రాబడితే బ్రేకీవెన్ అయినట్లే. ప్రస్తుతం 3రోజులకి ఈ సినిమా రూ. 13 కోట్ల వరకు షేర్ రాబట్టినట్లుగా తెలుస్తోంది. అయితే ఇప్పటి వరకు పండగ ఈ సినిమాకు అడ్వాంటేజ్ అయింది. బుధవారం నుండి ఈ సినిమా రాబట్టే కలెక్షన్లే అత్యంత కీలకం కానున్నాయి. అయితే, పాజిటివ్ టాక్‌తో పాటు.. మరో వారం, పది రోజుల వరకు ఇతర సినిమాలేవీ లేవు కాబట్టి.. కచ్చితంగా 'నా సామిరంగ' బ్రేకీవెన్ అయ్యి, లాభాల బాట పట్టే అవకాశం ఉంది.

# ప్రభాస్ చిత్రానికి రాజాసాబ్ పేరు ఖరారు





ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి రూపొందిస్తున్న చిత్రానికి 'రాజా సాబ్' అనే పేరు నిర్ణయించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో 'రాజా సాబ్' చిత్రాన్ని దర్శకుడు మారుతి రూపొందిస్తుండడంతో సినిమా మీద అందరిలోనూ ఆసక్తి నెలకొంది. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వింటేజ్ లుక్‌లో లుంగీ కట్టుకున్న ప్రభాస్ అందర్నీ ఆకట్టుకుంటున్నారు. సరదాగా, రొమాంటిక్‌గా సాగే క్యారెక్టర్ లుక్‌లో 'డార్లింగ్' ప్రభాస్‌ను చూడడంతో అభిమానులతో పాటు సినిమా లవర్స్ అందరికీ ఫ్రెష్ ఫీల్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లోనే ఒక కలర్‌ఫుల్ సినిమా చూడబోతున్న భావనని మారుతి కలిగించారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 'రాజా సాబ్' ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రానికి కార్తీక్ పళని సినిమాటోగ్రఫీని, తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. 'మగధీర', 'బాహుబలి' చిత్రాలకు వి.ఎఫ్.ఎక్స్ అందించిన కమల్ కన్నన్ ఈ సినిమాను వర్క్ చేస్తున్నారు.

# క్లీంకార మీద అభిమానుల పాట



హీరో రామ్‌చరణ్-ఉపాసనల కుమార్తె క్లీంకారకు చిరంజీవి అభిమానులు తమ అభిమానాన్ని పాట రూపంలో తయారుచేసి పంపించారు. సంక్రాంతి సందర్భంగా ఆ పాటను తల్లి ఉపాసన విడుదల చేశారు. ప్రస్తుతం నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్న ఈ వీడియోను ఎక్కువమంది వీక్షిస్తున్నారు. 'కిలకిలా నవ్వింది క్లీంకార.. జగమంతా దీవించే మనసారా' అంటూ సాగే ఈ పాటను రఘు బెల్లంకొండ రాశారు. ధనుంజరు ఆలపించారు. 'చిన్నారి కోసం మేము అందించిన చిరు కానుక ఉపాసనకు నచ్చడం మా అదృష్టం' అని రఘు సంతోషాన్ని వ్యక్తంచేశారు. చిరంజీవి- అల్లు అరవింద్ కుటుంబ సభ్యులంతా బెంగుళూరులో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.


# దూసుకుపోతున్న గుంటూరు కారం




టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం గుంటూరు కారం. ఈ సినిమాను తొలి రోజు నుంచి నెగెటివ్ టాక్, ట్రోల్స్ చుట్టుముడుతున్నా..కలెక్షన్ల విషయంలో మాత్రం తగ్గేదేలే అంటోంది. టాక్ మాటెలా ఉన్నా సూపర్ స్టార్ మ్యానరిజానికి అభిమానులు మరోసారి ఫిదా అయిపోతున్నారు. ఇప్పటికే థియేటర్లలో దగ్గర డ్యాన్సులు, కేకలతో హోరెత్తిస్తోన్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గుంటూరు కారం నెగెటివ్ టాక్‌తో సంబంధం లేకుండా అత్యంత అరుదైన ఫీట్‌ను నమోదు చేసింది. గుంటూరు కారం రూ.100 కోట్ల షేర్ రాబట్టింది. భరత్ అనే నేను, మహర్షి, సరిలేరు నీకెవ్వరు, సర్కారు వారి పాట సినిమాల తర్వాత ఈ రికార్డు సాధించిన చిత్రంగా గుంటూరు కారం నిలిచింది. దీంతో బ్యాక్ టు బ్యాక్ ఐదు సినిమాలకు రూ.100 కోట్ల షేర్ సాధించిన వన్ అండ్ ఓన్లీ టాలీవుడ్ హీరోగా రికార్డుల్లోకెక్కాడు ప్రిన్స్. గుంటూరు కారం శాటిలైట్ రైట్స్‌ను జెమినీ టీవీ దక్కించుకోగా.. పాపులర్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను దక్కించుకుంది. గుంటూరు కారం మేకింగ్ వీడియో, మేకింగ్ స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సెట్స్‌లో మీనాక్షి చౌదరి, శ్రీలీల, మహేశ్ బాబు, త్రివిక్రమ్ అండ్ ప్రొడ్యూసర్స్ టీం సరదా క్షణాలకు సంబంధించిన ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో ఎస్ థమన్ ఊరమాస్ కంపోజిషన్‌లో శ్రీలీల, మహేశ్ బాబు కాంబోలో వచ్చే హై ఓల్టేజ్ స్పైసీ హాట్ మాస్ కుర్చీని మడతపెట్టి సాంగ్ థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి.

# ఓజిలో పాటపాడనున్న పవన్ కళ్యాణ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ప్రజెంట్ పాలిటిక్స్ మీద ఆయన ఫుల్ కాన్సంట్రేట్ చేశారు. అందువల్ల, షూటింగులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఆయన షూటింగ్ చేయడం లేదు గానీ... ఆయనతో సినిమాలు చేస్తున్న దర్శక నిర్మాతలు సినిమా మీద వర్క్ చేయడం ఆపలేదు. పవన్ నటిస్తున్న క్రేజీ సినిమాల్లో 'ఓజీ' ఒకటి. దీని గురించి సంగీత దర్శకుడు తమన్ ఓ అప్డేట్ ఇచ్చారు. వన్ కళ్యాణ్ స్టార్ హీరో. ఆయన హీరో మాత్రమే కాదు... ఆయనలో ఓ సింగర్ కూడా ఉన్నారు. ఆయనతో పాట పాడించాలని తమన్ ప్లాన్ చేస్తున్నారు. 'సాహో' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న సినిమా 'ఓజీ'. ఆ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ 'ఓజీ' స్క్రిప్ట్ లో పవన్ గారి చేత పాడించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. మేం ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం' అని చెప్పారు. పవన్ కళ్యాణ్ గనుక ఓకే అంటే... 'ఓజీ'లో ఆయన పాటను మనం వినొచ్చు. ఈ సినిమా కోసం ఆల్రెడీ తమన్ కొన్ని ట్యూన్స్ ఇచ్చారు. అందులో ఓ పాటను పుణెలో షూటింగ్ కూడా చేశారు. 'ఓజీ'లో పవన్ సరసన యంగ్ హీరోయిన్ ప్రియాంకా అరుల్ మోహన్ నటిస్తున్నారు. వాళ్లిద్దరిపై ఆ పాట తీశారు. ఇంతకు ముందు 'తమ్ముడు' సినిమాలో 'ఏం పిల్ల మాటాడవా' పాటతో మొదలు పెడితే... అందులోనే 'తాటి చెట్టు' నుంచి 'ఖుషి' సినిమాలో 'బై బయ్యే బంగారు రవణమ్మ...', 'జానీ' సినిమాలో 'నువ్వు సారా తాగకు', 'రావోయి మా ఇంటికి', 'పంజా'లో 'పాపారాయుడు', 'అత్తారింటికి దారేది'లో 'కాటమరాయుడు', 'అజ్ఞాతవాసి' సినిమాలో 'కొడకా కోటేశ్వర్ రావు' పాటలు పాడారు.



# భారత్ రాష్ట్ర సమితి పాయే..
# తెలం'గాణం' జనసమితి వచ్చే

- పదేళ్లకు ఫలించిన కోదండరామ్ తెలం'గాణం'
- తెలంగాణ జనసమితి థాటికి కొట్టుకుపోయిన భారత్ రాష్ట్ర సమితి
- కాంగ్రెస్'తో కలిసి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చిన జేఏసీ కన్వీనర్
- నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా పాలనకు బాటలు వేసిన మాస్టారు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతదేశంలోనే కొత్త రాష్ట్రం తెలంగాణలో సుదీర్ఘకాలం తర్వాత గత ఏడాది డిసెంబర్ 7న కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున టీపీసీసీ చీఫ్, ఏనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

### పదేళ్లుగా గులాబీ సర్కారుతో కొట్లాటా..

అయితే దాదాపు పదేళ్లుగా కేసీఆర్ సర్కారును, అప్పటి తెరాసను, నేటి బీఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని భావించిన వాళ్లలో తెలంగాణ జేఏసీ కన్వీనర్, ప్రముఖ ఉద్యమకారుడు, ప్రొఫెసర్ ముద్దసాని కొదండరాం ప్రథమ వరుసలో నిలుస్తారు.
నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడిన తెలంగాణ ప్రజలు, ఒక దశలో హైదరాబాద్'తో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులను పొగొట్టుకుంది. ఎన్నో ప్రాణ త్యాగాలను చేసింది.
మరోవైపు రాష్ట్ర సాధన కోసం రాజకీయ పార్టీలు సహా సకల జనులను ఏకం చేసి తెలంగాణ కోసం పోరాటం చేసిన వారికి కేసీఆర్ పోకడ తీవ్ర నిరాశపర్చింది. ప్రజా పాలనకు స్వస్తి పలికి, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చకుండా కుటుంబ పాలనగా మార్చి రాష్ట్రంలో తీవ్ర అలజడులు, అసంతృప్తులకు అప్పటి ఉద్యమ నేత, తెలంగాణ తొలి సీఎం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమయ్యారు.

### కుటుంబ పాలనకు చరమగీతం..

తనకు కేవలం తెలంగాణ రాష్ట్రం వస్తే చాలన్న ఉధ్యమంలో ఎన్నో సార్లు వల్లెవేసిన కేసీఆర్, రాష్ట్రం ఏర్పడి టీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే మెల్లగా కుటుంబం మొత్తాన్ని రాజకీయంలో దించేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు, ఉన్నతాధికారులకంటే కేసీఆర్ కుటుంబమే పవర్ ఫుల్'గా మారింది. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని పదేళ్లు శాసించారు. నిరంకుశ, నిర్బంద పాలనలో మరోవైపు 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తమ ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, డీఏలు, సమయానికి జీతాలు, పీఆర్సీ, బదిలీలు, స్పౌజ్ బదిలీ లాంటి అంశాల్లో గులాబీ సర్కారు చాలా కర్కోదకంగా వ్యవహరించినట్లు ఉద్యోగులు వాపోయేవారు.

### మాస్టారు రాజకీయ ప్రయాణం :



తెలంగాణ జన సమితి తెలంగాణ ముందస్తు ఎన్నికల ముంగిట 2018 మార్చి 31న కోదండరాం అధ్యక్షుడిగా ఏర్పాటైంది. 2009 నుంచి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించే అఖిల పక్ష తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఉద్యమాన్ని నడిపించిన మాస్టారు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో ఆచార్యుడిగా వేలాది విద్యార్థులను చైతన్యం చేశారు. హైదరాబాద్ సరూర్ నగర్'లో 2018, ఏప్రిల్ 29న జరిగిన భారీ బహిరంగ సభలో అధికారికంగా ప్రకటించారు. రైతులు, యువకులు, మహిళలు, ఇతర అన్ని వర్గాల సమస్యలు తీర్చడంలో అధికార టీఆర్ఎస్ ఫెయిల్ అయ్యిందని, ఈ మేరకు వ్యక్తుల్లో మార్పు కంటే పాలనలో మార్పు కోసం కృషి చేసేందుకు పార్టీని లాంచ్ చేస్తున్నామన్నారు.
ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ ఏర్పాటు లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణ జనసమితి బడా వ్యాపార సంస్థలు, కార్పొరేట్ సంస్థల విరాళాలు సేకరించబోమని ప్రకటించడం కోదండరాం చిత్తశుద్ధికి నిదర్శనంగా మారింది.

### పార్టీ రంగు :

పార్టీ జెండాలో పైన పాలపిట్ట రంగు, కింద ఆకుపచ్చ రంగు, మధ్యలో చక్రంతో జెండా రూపొందించారు. పాలపిట్ట విజయానికి సంకేతం కాగా, ఆకుపచ్చ రంగు అభివృద్ధికి చిహ్నమని జెండా విశిష్టతను కోదండరాం పార్టీ ఆవిర్భావ సభలో వివరించారు. జెండా మధ్య అమరుల ఆకాంక్షను వ్యక్తం చేస్తుందన్నారు.

### ఆశయాలు :

తెలంగాణ ప్రజల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు, ఉద్యమ ఆకాంక్షలను అమలు చేసేందుకు టీజేఎస్ స్థాపించామన్నారు. గత ఎన్నికలు 2018లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి మరోసారి విజయం సాధించగా, ఈసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్ధతునిచ్చిన తెలంగాణ జన సమితి, కింగ్ మేకర్'గా అవతరించింది.



### ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారు..

అధికార బీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా, తమ పార్టీ పోటీ చేస్తే ఎక్కడ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోతాయేనని, అలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకున్నారు కోదండరామ్. ఈ క్రమంలోనే పోటీ నుంచి తమ పార్టీని తప్పించారు. కానీ రాజకీయ పొత్తులను ఖరారు చేసుకున్నాక కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్ధతును ప్రకటించేశారు. ఫలితంగా ఓట్లు చీలకుండా వ్యూహం రచించారు. నవంబర్ 30న పోలింగ్ జరగ్గా, డిసెంబర్ 3న ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ సాధారణ మెజారిటీ సాధించి తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీతో పాటు జనసమితి కృషి చేసింది. తద్వారా 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనకు స్వస్తి పలికడం గమనార్హం.

# డ్రగ్స్ మత్తుకు మందేది.?

- చాపకింద నీరులా విస్తరించిన డ్రగ్స్ వ్యవహారం నేడు బలీయశక్తిగా మారిందా
- ప్రపంచ జనాభలో 185 మిలియన్ల ప్రజలు డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు సమాచారం
- డ్రగ్స్ పై నమోదైన కేసులన్ని ఏమైనాయి
- గత ప్రభుత్వ పెద్దలకు డ్రగ్స్ వ్యవహారంలో సంబందాలున్నట్లు ఆరోపణలు
- హైదరాబాద్ మహనగరంతో పాటు పట్టణాలకు, పల్లెలకు పాకిన డ్రగ్స్ వ్యవహారం
- గతంలో నమోదైన కేసులపై లోతుగా విచారణ జరపాలి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ వినియోగం పెరిగిపోతుండగా ఎంతో గొప్ప భవిష్యత్తున్న యువత సమిదలుగా మారుచున్నారు. డ్రగ్స్ నిర్మూలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో పటిష్టమైన చర్యలు చేపట్టినప్పటికి దేశంలోని ఏ మూలన ఈ వ్యవహారం బయటకు వచ్చినను దాని మూలాలు రాష్ట్రంలోనే బయట పడుచున్నాయి. నగరంలోని కాలేజీలు, మాల్స్, పబ్ లు, ట్రాపిక్ సిగ్నల్స్ వద్ద భిక్షాటన చేసే వారు కూడా ఈ దందా చేస్తున్నారంటే పరిస్థితి ఎంత వరకు దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఇక గత ప్రభుత్వ హయంలో లెక్కకుమించిన కేసులు పెట్టినను ఏ ఒక్క కేసు నిలబడకపోవడం గమనార్హం. దీనికి కారణం ఈ వ్యవహారంలో గత ప్రభుత్వలోని కొందరు పెద్దలకు ప్రత్యక్ష్యంగా ఈ వ్యవహారంతో సంబందాలు ఉండడమే కారణం. కాని ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుతం డ్రగ్స్ మాఫియాపై ఉక్కు పాధం మోపడం శుభసూచకం. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ అధికారుల సమావేశంలో మాట్లాడుతు డ్రగ్స్ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని, రాష్ట్రంలో డ్రగ్స్ పేరు వినబడడానికి వీలు లేదని ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో చాపకింద నీరులా విస్తరిస్తు నేడు ఒక బలమైన శక్తిగా మారిన డ్రగ్స్ వ్యవహారంలో కులంకషంగా దర్యాప్తు చేసి ఆరోపణలు వచ్చిన వారిపై లోతుగా దర్యాప్తు జరిపి దోషులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని మూలాలను నరికివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిలో దోషులు ఎంతటి వారైనను ఉపేక్షించాల్సిన అవసర లేదు.

### అత్యంత భయంకర వ్యసనం

నేడు సమాజంలో యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత తీవ్రమైనది. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభవం ఉన్న వ్యసనం. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అంటే 185 మిలియన్ల ప్రజలు ఇలా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి.

### మాధక ద్యవ్యాలంటే ఏమిటి.?

మాదక ద్రవ్యాలు అంటే మానవ శరీరానికి తీవ్ర హాని కలిగించే కొన్ని ఉత్ప్రేరక పదార్ధాలు. వీటిని డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాధకరమైన వ్యసనము. మాదక ద్రవ్యాలలో నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్.ఎస్.డి అనే రకరకల డ్రగ్స్ ఉన్నాయని సమాచారు. ఈ మాదక ద్రవ్యాలు చీకటి బజార్లో అందుబాటులో ఉండగా వివిధ ప్రాంతాలలో సంకేత నామాలతో చలామణీ అవుతుంటాయని సమాచారం. ఇలా అక్రమ వ్యాపారాలు దొంగ రవాణాకు పాల్పడుతు కోట్లాకు పడగలెత్తుతుంటే వీటి మాయలో పడి యువత వాటి మత్తుకు దాసోహం కావడం గమనార్హం. డ్రగ్స్ కు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులతో పాటు సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులై కొట్టుమిట్టాడుతున్నారు. ఒకసారి డ్రగ్స్ కు బానిసలైన వారు వీటిని సంపాదించుకోవడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు. మాదక ద్రవ్యాల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ చట్టాన్ని తెచ్చింది. దీని ప్రకారం గంజాయి వంటి పంటలు పండించేవారు, మత్తుమందుల వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు. డ్రగ్స్ కు బానిసలైన వ్యసనపరుల్ని మళ్ళీ మామూలు మనుషులుగా చేయడం చాల కష్టమైన పని. వీరిని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కొంత వరకు కాపాడ వచ్చని వైద్యులు చెప్పుచున్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారం కఠినంగా ఉండడంతో ప్రజలు ఉపిరి పీల్చుకుంటున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రాష్ట్రం నుండి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నారు.

# లంచాలకు అధికారులు అమ్ముడు పోయారా.?

## వార్డు కార్యాలయం ముందే అక్రమ నిర్మాణం

- కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు జిహెచ్ఎంసి నిబంధనలు వర్తించవా.?
- పత్రికలో అవినీతి కథనాలు వచ్చిన డోంట్ కేర్ అంతా మామూలే మాయేనా.?
- ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ అవినీతి, అక్రమాలపై స్పందించరా.?





**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. లంచాలు ఇస్తే చాలు అధికారులు ఎలాంటి అక్రమ నిర్మాణానికైనా సై అంటున్నారు. ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వ నియమ నిబంధనలు వర్తించవు ఎందుకంటే అధికారులకు కావలసింది ఓన్లీ క్యాష్, నో రూల్స్ అన్నట్లుగా మారింది పరిస్థితి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులకు అక్రమ నిర్మాణాలపై ఎంత లాభం వస్తుందో అదే లెక్క కానీ ప్రభుత్వం ఎంత నష్టపోతుందో వాళ్లకు అవసరం లేదు వాళ్లకు కావలసింది మనీ మనీ. పక్కింటి ప్లాట్ నెంబర్ 125 మహేష్ నగర్ వద్ద వార్డు కార్యాలయం ముందే అక్రమ నిర్మాణం జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టిల్ట్ లో నిర్మాణాలు, అక్రమ అంతస్తులు కాప్రా సర్కిల్ పరిధిలో సహజంగా మారాయని ఒక్కొక్క దానికి ఒక్కొక్క రేటు చొప్పున అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడమే ఎసిపి గిరిరాజుకు డ్యూటీ గా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పత్రికలో కథనాలు వచ్చిన జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు విజిలెన్స్ విభాగం మొద్దు నిద్రలో ఉందని ఉన్నత అధికారులు సైతం మామూళ్లలో వాటాలు అందుతున్నాయని అందుకోసమే మౌనం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### వార్డు కార్యాలయం ముందే అక్రమ నిర్మాణమా..



కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి ఎంత తీవ్రస్థాయికి చేరిందో మహేష్ నగర్ వార్డు కార్యాలయం ముందు అక్రమ నిర్మాణం జరుగుతుంటే అక్కడ ఉండే న్యాక్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వీళ్లకు లంచాలు ఇస్తే అక్రమ నిర్మాణాలు ఎలా అయిన నిర్మించుకోవచ్చా.? నియమ నిబంధనలు ఇక్కడ వర్తించవా.? లంచాలే ప్రధానమా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# లోక్‌సభలో బిఆర్ఎస్
# గెలవాల్సిందే: హరీష్ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** ఢిల్లీలో ఎవరు అధికారంలో ఉన్నా తెలంగాణ గొంతుకను వినిపించేది కేవలం బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి, సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. నాగర్ కర్నూల్‌లో పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి అయ్యాక కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిస్తేనే హామీలు అమలవుతాయని అన్నారు. రాష్ట్రానికి ఏది రావాలన్నా బీఆర్ఎస్ ఒత్తిడితోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని.. పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588